మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK
M.Sc B.Ed
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp :9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి

మనం
జనంకోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
08 ఆదివారం ఫిబ్రవరి 2026 పేజిలు:8

# గతపాలకుల నిర్లక్ష్యం..

## అస్తవ్యస్తంగా గ్రామీణ రహదారులు

**గతపాలకులు పిచ్చి పరాకాష్టకు చేరి రైతుల భూమి పై జగన్ ఫోటో ముద్రించి పంపిణీ చేశారు**

**రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**శ్రీకాకుళం , ఫిబ్రవరి 7 మనం న్యూస్ :** అన్నదాతకు ఆలంబన... భూమికి రక్షణ రాజముద్రతో పాస్‌పుస్తకాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.శనివారం నందిగాం మండలంలో మంత్రి వర్యులు పర్యటించారు. తొలుత పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాన, ప్రారంభోత్సవం చేశారు.బెజ్జపల్లి, పోతులూరు, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నందిగాం మండలం చిన్న తామరాపల్లిలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైకాపా హయాంలో 'జగనన్న శాశ్వత భూ హక్కు భూరక్ష పథకం' పేరుతో గ్రామాల్లో రీ--సర్వే నిర్వహించి, భూ హక్కు పత్రాలను తప్పులతడకగా ముద్రించారని విమర్శించారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. సర్వే రాళ్లు, పాస్‌పుస్తకాలపై జగన్ ఫొటోలను ముద్రించి భూములను లాక్కునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజముద్రతో పాస్‌పుస్తకాలను అందించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో పబ్లిసిటీ పిచ్చితో పట్టాదారు పాస్‌పుస్తకాలపై జగన్ ఫొటోను ముద్రించారని విమర్శించారు భూముల రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో ప్రభుత్వం కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీని చేపట్టిందని తెలిపారు. తప్పులను సరిదిద్ది ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయడమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని అన్నారు. ఎన్నికల హామీల్లో

2లో

# సమస్యల పరిష్కారానికి డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండి'

## సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి




**విశాఖపట్నం, మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ఫిబ్రవరి 07:** ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ సంబంధిత సమస్యలను మరింత వేగవంతంగా పరిష్క రించే లక్ష్యంతో'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండి' విధా నాన్ని ప్రవేశపెడుతున్నామని సంస్థ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించనున్న డయల్ యువర్ సీఎండి కార్యక్రమాన్ని ఈనెల 9 వ తేదీ నుంచి ప్రారంబి స్తున్నామని తెలిపారు. సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయ నగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, ఏ ఎస్ ఆర్ పాడేరు, రాజమ హేంద్ర వరం, కాకినాడ, డా.బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన విద్యుత్ వినియోగ దారులు ఫోన్ నంబరు 86884 00499 ద్వారా విద్యుత్ సంబ ంధిత సమస్యలను తెలియ జేయవచ్చని వెల్లడించారు. విశాఖపట్నం

2లో

# చోడవరం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు తనిఖీలు







**చోడవరం మనం ప్రతినిధి ఫిబ్రవరి 7 :** చోడవరం న్యాయస్థానంలో సముదాయంలో గల సీనియర్ సివిల్ జడ్జి కోర్టు సాధారణ తనిఖీల్లో భాగంగా ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు విచ్చేశారు. చోడవరం అదనపు జిల్లా కోర్టు నందు ఇకపైన ఎన్.డి.పి.ఎస్. బెయిల్స్ ఫైల్ చేసుకొనుటకు ఆదేశాలు జారి చేశారు. ఈ ఆదేశాలుతో ఇకపై ఎన్.డి.పి.ఎస్.

2లో

# గజదొంగ అచ్చి మహేష్ రెడ్డి అరెస్ట్..




**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి:** విశాఖపట్నం నగరంలో జరిగిన వరుస గృహ దొంగతనాల కేసులో గజదొంగ అచ్చి మహేష్ రెడ్డి అలియాస్ సన్నీని గాజువాక క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసి శనివారం వివరాలు వెల్లడించారు. ?కాకినాడకు చెందిన అచ్చి మహేష్ రెడ్డి (27), సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తూ విలాసవంతమైన జీవితం కోసం దొంగతనాలకు అలవాటు పడ్డాడు .విశాఖపట్నం సిటీ పరిధిలోని గాజువాక, అరిలోవ, మల్కాపురం ప్రాంతాల్లో మొత్తం 26 గృహ దొంగతనాలకు పాల్పడ్డాడు.పోలీసులు ఇతని నుండి 699 గ్రాముల బంగారం, 3 కేజీల 805 గ్రాముల వెండి, ఒక బీఎండబ్ల్యూ కారు (ఏపీ10 ఏవి 0400) స్వాధీనం చేసుకున్నారు.సుమారు 15,63,980/-. విలువ గల సొత్తును స్వాధీనపరచుకున్నారు. చోరీ జరిగిన విషయం పై అందిన ఫిర్యాదు మేరకు గాజువాక పోలీసులు సిసి కెమెరాలు మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి 2026 ఫిబ్రవరి 07న ఉదయం గాజువాకలో పట్టుకున్నారు.నిందితుడు గతంలోనూ అనేక నేరాల్లో పాల్గొన్నాడు. ఇతనిపై కాకినాడ, రాజమండ్రి వంటి ప్రాంతాల్లో సుమారు 32 కేసులు ఉన్నాయి.రాజమండ్రి సెంట్రల్ జైలులో 14 నెలలు శిక్ష కూడా అనుభవించాడు. జైలు నుండి విడుదలైన తర్వాత మళ్ళీ దొంగతనాలు కొనసాగించాడు.విశాఖ ప్రజలకు విజ్ఞప్తి

3లో

# ప్రభుత్వ భూములలో అభ్యంతరం లేని ఆక్రమణల క్రమబద్ధీకరణ

## రెవెన్యూ అధికారులు పూర్తి దృష్టి సారించాలి.

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 8 :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెగ్యులరైజేషన్ (క్రమబద్ధీకరణ) ప్రక్రియలో భాగంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాల సమావేశం మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌తో కలసి జిల్లా రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసిల్దార్లు, ఆర్ఐలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెగ్యులరైజేషన్

2లో



# శిఖర్ సే సాగర్ తక్ స్వచ్ఛతపై అవగాహన

విశాఖపట్నం, మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 7: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ, సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న 'శిఖర్ సే సాగర్ తక్' స్వచ్ఛత అవగాహన కార్యక్రమాల్లో భాగంగా రెండవ రోజు అనగా 2026 ఫిబ్రవరి 8 ఆదివారం ఉదయం 7 గంటల 45 నిమిషాలకు సముద్ర తీర పరిశుభ్రత (బీచ్ క్లీనింగ్) , సైక్లోథాన్ మొదలగు కార్యక్రమాలను విశాఖ ఆర్కే బీచ్ లో, కాళీమాత దేవాలయం సమీపంలో నిర్వహించడం జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ శనివారం తెలిపారు.ఈ కార్యక్రమాలలో జీవీఎంసీ

2లో

# గోకులపాడు గ్రామ పరిసరాల్లో పేకాట శిబిరంపై దాడి ఐదుగురు వ్యక్తుల అరెస్ట్



**ఎస్.రాయవరం, మనం న్యూస్ ఫిబ్రవరి 07:** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్., నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పీ.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనే లక్ష్యంగా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో, ఈరోజు ఎస్. రాయవరం ఎస్.ఐ విభీషణ రావు మరియు వారి సిబ్బందికి అందిన నమ్మదగిన సమాచారం మేరకు గోకులపాడు గ్రామ శివారులో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి: నగదు: ?3,700/- ,52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ తెలిపారు. గ్రామంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టవిరుద్ధమైన పనుల గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని ఆయన కోరారు.

# గతపాలకుల నిర్లక్ష్యం - అస్తవ్యస్తంగా గ్రామీణ రహదారులు

మొదటిపేజీ తరువాయి

భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాజముద్రతో పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తామని, రైతులకు పూర్తి భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. నూతన పాస్‌పుస్తకాల పంపిణీ సమయంలో కూడా పట్టాదారుల వివరాలు తప్పుగా నమోదైతే వాటిని తక్షణమే సరిచేసేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఫోన్ తో స్కాన్ చేసి చూసినా సమగ్ర సమాచారం రైతులకు తెలిసిపోతుందని అన్నారు. రూ. 2 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

గ్రామీణ ప్రాంతాల సర్వాంగాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రూ. 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, గ్రామాల అభివృద్ధిలో రహదారులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. మెరుగైన రహదారులు ఉంటే వ్యవసాయం, వ్యాపారం, రవాణా మరింత బలోపేతం అవుతాయని, తద్వారా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు.

**గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి నోచుకోని పల్లెలు**
**మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

గత ఐదేళ్లుగా పల్లెలు అభివృద్ధికి నోచుకోలేదని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. తెలుగు దేశం పార్టీ హయాంలో నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులను, ప్రభుత్వం మారిన తరువాత కొనసాగించకుండా ఐదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. దీంతో అనేక గ్రామాల్లో మౌలిక వసతులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని, రహదారులు, డ్రైనేజీ వంటి కీలక పనులు పూర్తికాక గ్రామాల అభివృద్ధి తీవ్రంగా దెబ్బతిన్నదని మంత్రి అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి కారణంగానే గ్రామాలు వెనుకబడ్డాయని స్పష్టం చేశారు.

# అనకాపల్లి జిల్లాలో రోడ్డు ప్రమాదం ఒకరు మృతి

**అనకాపల్లి మనం ప్రతినిధి:**

సామాజిక అచ్యుతాపురం నుండి అనకాపల్లి వెళ్తుండగా తిమ్మరాజుపేట పెట్రోల్ బంకు సమీపంలో మారుతి షిఫ్ట్ కారు ఆటో ను ఢీ కొనడంతో పల్టీ కొట్టిన ఆటో ఆటోలో ప్రయాణిస్తున్న భార్యాభర్తలు.భర్త మృతి, భార్యకు తీవ్రగాయాలు AP 31 AS 1080 నెంబర్ గల మారుతి షిఫ్ట్ కార్ అనకాపల్లి నుండి అచ్యుతాపురం వస్తున్న AP31TC 7562 ఆటోని ఢీకొనడంతో గోరస నాగేశ్వరరావు అనే వ్యక్తి మృతి.

# మన్యం జిల్లా కలెక్టరు, ఎస్పీ, జేసీ లను కలిసిన బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన





**మన్యం జిల్లా ఫిబ్రవరి 07 మనం న్యూస్ :** బొబ్బిలి శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు పార్వతీపురం-మన్యం జిల్లా కలెక్టర్ , డాక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ని ఎస్పీ ఎస్. వి మాధవ రెడ్డి ని, జాయింట్ కలెక్టర్ జ. యశ్వంత్ కుమార్ రెడ్డి ని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి తీసిన వైల్డ్ లైఫ్ ఫొటోలతో తయారు చేసిన క్యాలెండరును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్వతీపురం టిడిపి సీనియర్ నాయకులు శ్రీ మజ్జి కృష్ణమోహన్

# చోడవరం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు తనిఖీలు

(మొదటిపేజీ తరువాయి)

(గంజాయి, మాదక ద్రవ్యాల) కేసులు సత్వర విచారణ మరియు పోలీస్ లకు ఛార్జ్ షీట్ వేసుకొనుటకు, సాక్షులకు అందుబాటులో ఉంటుందని న్యాయమూర్తులు న్యాయవాదులు అబి .ప్రాయపడ్డారు. దిని పై చోడవరం బార్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తపరచి, ఉమ్మడి విశాఖ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి చిన్నంశెట్టి రాజునఉ సన్మానించారు. అనంతరం జిల్లా జడ్జి స్వయం భువిగ్నేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలు జరిపారు. జిల్లా జడ్జిని దేవస్థానం ఈ.వోఎస్. వి.విసత్య నారాయణమూర్తి ఆలయ మర్యాదలతో సాదరంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 9వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి హరి నారాయణ, ప్రధాన సీనియర్ సివిల్‌జడ్జి గౌరీ శంకరావు, జూనియర్ సివిల్ జడ్జి జి స్వర్ణ అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి. సూర్య కళ, 9వ అదనపు జిల్లా కోర్టు ఏపీపీ చీపురుపల్లి సూర్యనారాయణసీనియర్ న్యాయవాదులు కాంగ్రేగుల డేవిడ్, బార్ అసోసియేషన్ న్యాయ వాదులు తదితరులు పాల్గొ న్నారు.

# శిఖర్ సే సాగర్ తక్ స్వచ్ఛతపై అవగాహన

మొదటిపేజీ తరువాయి

కమిషనర్ కేతన్ గార్గ్, సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ కుమార్ దిలీప్ , ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్ పి సింగ్ హాజరుకానున్నారు. కావున, ఈ కార్యక్రమానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, రిపోర్టర్లు 8న అనగా శనివారం ఉదయం 7-45 గంటలకు ఆర్కే బీచ్ కాళీమాత దేవాలయం సమీపంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు హాజరు కావాలని కోరారు

# సమస్యల పరిష్కారానికి డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండి'

మొదటిపేజీ తరువాయి

ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యా లయంలో ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు డయల్ యువర్ సీఎండి కార్యక్రమాన్ని నిర్వహిం చనున్నామని తెలిపారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు, హెచ్చుతగ్గులు, కొత్త సర్వీసుల జారీలో జాప్యం, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి, తదితర విద్యుత్ సంబంధిత సమస్యలపై ఫిర్యాదులను నేరుగా సీఎండి దృష్టికి తీసుకురా వచ్చున్నారు. ఈ అవకాశాన్ని సంస్థ పరిధిలోని 11 జిల్లాల వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సీఎండి పృథ్వీతేజ్ విజ్ఞప్తి చేసారు.

# స్పెషల్ పార్టీ పోలీసులకు అంబుస్ - కౌంటర్ అంబుస్ పై శిక్షణ



**పార్వతీపురం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి:** పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు మొబిలైజేషన్ కార్యక్ర మంలో భాగంగా, ప్రస్తుత భద్రతా పరిస్థితులు విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను దృష్టిలో ఉంచుకుని స్పెషల్ పార్టీ పోలీసులకు అంబుస్ కౌంటర్ అంబుస్ అంశాలపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించినారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అంబుస్‌కు సంబంధించిన ప్రాథమిక సూత్రాలు, శత్రువుల ఆకస్మిక దాడులను ముందుగానే గుర్తించే విధానాలు, దాడి జరిగిన సమ యంలో తీసుకోవాల్సిన తక్షణ చర్యలు, జట్టు సమ న్వయం మరియు కమ్యూనికేషన్ పద్ధతు లపై సవివరంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా కౌంటర్ అంబుస్ వ్యూహాలపై శిక్షణ అందించి, శత్రు దాడులను సమర్థవంతంగా ఎదుర్కొనడం, పరిస్థితిని నియంత్రణలోకి తీసుకురావడం, ప్రాణనష్టం మరియు ఆస్తినష్టం తగ్గించడంపై ప్రాక్టికల్ అవగాహన ఇచ్చారు. ఫీల్డ్ లెవల్ డ్రిల్స్ మాక్ ఎక్సర్‌సైజ్‌ల ద్వారా వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా తర్ఫీ దిచ్చారు. అదే విధంగా ఆయు దాల ఫైరింగ్ ప్రాక్టీసు తరగతులు కూడా నిర్వహించి సిబ్బందికి శిక్షన నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, ఆర్ఐలు రాంబాబు, నాయుడు ఆర్ ఎస్సైలు, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములలో అభ్యంతరం లేని ఆక్రమణల క్రమబద్ధీకరణ

(మొదటిపేజీ తరువాయి)

(క్రమబద్ధీకరణ) ప్రక్రియ పట్టాల పంపిణీపై అధికారులు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని క్షేత్రస్థాయిలో ఉన్న అడ్డంకులను తొలగించాలని ఆదేశించారు. క్రమబద్ధీకరణ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని అర్హత కలిగిన దరఖాస్తులకు సంబంధించి ఈ నెల 18 లోగా పట్టాలు పంపిణీకి సిద్ధం చేయాలని మిగిలిన వాటిని ఈ మార్చి 31లోగా పూర్తిస్థాయిలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వ భూములను అనధికారికంగా ఆక్రమించి నిర్మించిన ఇళ్లు లేదా చేసుకున్న సాగును, నిర్దిష్ట రుసుము చెల్లించి చట్టబద్ధం చేయడానికి, క్షేత్రస్థాయిలో ఉన్న అడ్డంకులను తొలగించి లబ్ధిదారులకు వారి బకాయిల వివరాలను తెలియజేస్తూ నోటీసులు పంపించడం, పాక్షికంగా చెల్లింపులు చేసిన దరఖాస్తుదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. చెల్లింపులు క్లియర్ కాని దరఖాస్తుదారుల కోసం ప్రత్యేక బృందాల ద్వారా క్రమబద్ధీకరణ పై అవగాహన కలిగించాలన్నారు.జీవో 388 పరిధిలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఒక్క రూపాయి కూడా చెల్లించని యెడల వారిని జీవో 388 పరిధి నుంచి తొలగించి, వారిని జీవో 30 కింద కొత్తగా దరఖాస్తు చేసుకోమని సూచించాలని స్పష్టం చేశారు.గాజువాక ప్రాంతంలో జీవో 45 కింద ఆమోదం పొందిన దాదాపు 1,000 పట్టాలను సిద్ధం చేసి, ఈ నెల 18 నాటికి పంపిణీకి సిద్ధంగా ఉంచాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.జీవో 296 మరియు 388 కింద ఉన్న కన్వేయన్స్ డీడ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని, సుమారు 2,000 కన్వేయన్స్ డీడ్లను మార్చి నెలాఖరు కల్లా పూర్తి చేయాలని తెలిపారు. ఈ ప్రక్రియలో ఉన్న పెండింగ్ పనులను ఈ నెల చివరి నాటికి ప్రాథమికంగా ముగించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.జీవో 84 మరియు 27 ప్రకారం యు ఎల్ సి భూములపై అధికారులతో సమీక్షించారు అదేవిధంగా 22ఏ డీ-నోటిఫికేషన్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్స్ పై కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

# వడ్డీ రాజకుమార్ సొంత నిధులతో సామాజిక సేవ "రైతులందరం కలిసి గ్రామాభివృద్ధికి తోడ్పడదాం"

**మాడుగుల, మనం ప్రతినిధి:** సామాజిక బాధ్యత అంటే కేవలం మాటలు చెప్పడం కాదు, చేతల్లో చూపించాలని శ్రీ గోసమాంబ వ్యవసాయ ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం (సొసైటీ) సీఈఓ వడ్డీ రాజకుమార్ నిరూపించారు. జమ్మాదేవిపేట మరియు లోవపొన్నవోలు పంచాయతీల పరిధిలోని ఎస్.టి గ్రామాల్లో శ్మశానవాటికల దుస్థితిని గమనించి, ఆయన తన సొంత నిధులతో వాటిని ప్రక్షాళన చేసే కార్యక్రమాన్ని చేపట్టారు.

**రైతు బాంధవునిగా సొంత నిధులతో అభివృద్ధి**

గవరవరం, ఎల్.కే. గడభవీధి, కొండలపాడు గ్రామాల్లోని శ్మశానవాటికలు ముళ్లపొదలతో నిండిపోయి ప్రజలు ఇబ్బంది పడుతుంటే, ఎవరూ చెప్పకపోయినా రాజకుమార్ గారు స్పందించారు. మూడు రోజుల పాటు



జేసీబీలతో జంగిల్ క్లియరెన్స్ చేయించడమే కాకుండా, శ్మశానవాటికకు వెళ్లేందుకు కొత్తగా రహదారిని కూడా నిర్మించారు.

**"నేనూ రైతునే.. అందరం కలిసి చేద్దాం"** ఈ సందర్భంగా సీఈఓ వడ్డీ రాజకుమార్ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు:

"నేను కూడా ఒక రైతునే. మన రైతుల కష్టాలు, మన గ్రామాల సమస్యలు మనకే తెలుస్తాయి. అందుకే నా వంతుగా నా సొంత నిధులతో ఈ పనులు చేస్తున్నాను. కేవలం నేనొక్కడినే కాదు, రైతులందరం చేయి చేయి కలిపి మన గ్రామాలను మనమే అభివృద్ధి చేసుకుందాం."

**ప్రజల ప్రశంసలు...** సొసైటీ సీఈఓ హోదాలో ఉంటూనే, ఒక సామాన్య రైతు బిడ్డగా గ్రామ సమస్యలపై ఆయన చూపిస్తున్న చొరవను స్థానిక నాయకులు, ప్రజలు కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ప్రెసిడెంట్ నీలపు రాము, మాజీ ప్రెసిడెంట్ రాజుబాబు, మాజీ ఎంపీటీసీ చినసూరిబాబు మరియు ఇతర సొసైటీ డైరెక్టర్లు, గ్రామస్థులు పాల్గొని రాజకుమార్ గారికి మద్దతు ప్రకటించారు.

## గిరిజన ప్రాంతాల అభివృద్ధే బీజేపీ లక్ష్యం-పాంగి రాజారావు



**చింతూరు ఫిబ్రవరి 7 (మనం న్యూస్):** ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి వేగంగా జరుగుతోందని బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పాంగి రాజారావు చింతూరులో జరిగిన సమా వేశంలో మాట్లాడుతూ దేశ తొలి గిరిజన రాష్ట్రపతిగా ద్రౌపతి మురుము నియామకం ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో గిరిజన ముఖ్యమంత్రుల నియామకం, గిరిజనులపై బీజేపీ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. గతంలో లేని విధంగా విద్య, వైద్యం, రహ దారులు, సమాచార, ఆరోగ్య రంగాల్లో కేంద్ర ప్రభుత్వం పెద్దఎత్తున అభివృద్ధి చేసిందని చెప్పారు. ఈ అభివృద్ధిని గ్రామ గ్రామాన ప్రజలకు వివరిం చాలనిచింతూరులో జరిగిన బీజేపీ నాలుగు మండ లాల కార్యకర్తల సమావేశంలో బిజెపి శ్రేణులకు దిశా, నిర్దేశం చేశారు. ఉమ్మడి పాడేరు జిల్లా అధ్యక్షురాలు మటం శాంత కుమారి మాట్లాడుతూ పార్టీ నిర్మాణంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని,ఉపాధి హామీ పథకంపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలాంటి అపోహలను తిప్పి కొట్టాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి విజయం కోసం కార్యకర్తలు కష్టపడాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు ఉపాయం వెంకయ్య, చింతూరు మాజీ మండలాధ్యక్షుడు రమణారెడ్డి పలువురు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సేవే లక్ష్యంగా కుటుంబ స్ఫూర్తితో పనిచేయాలి

- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ
- విశాఖపట్టణం, అల్లూరి, పోలవరం జిల్లాల అధికారులతో వీఎంఆర్డీఏలో సమీక్ష
- ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు ప్రశంసా పత్రాలు



**విశాఖపట్టణం, మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 07:** ప్రభుత్వ లక్ష్యాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు సమష్టిగా, కుటుంబ స్ఫూర్తితో పనిచేస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎప్పుడూ ఉద్యోగుల బాగు కోసం తపిస్తుంటారని, దానిలో భాగంగానే ఒకేసారి 77 మందికి సీఈవోలుగా, మరొక పదివేల మందికి పదోన్నతులు కల్పించామని, పంచాయతీ కార్యదర్శి పేరును పంచాతీయ అభివృద్ధి అధికారిగా, ఈవోపీఆర్డీని డిప్యూటీ ఎంపీడీవో హోదాగా పరిగణిస్తున్నామని గుర్తు చేశారు. మనమంతా ఒక కుటుంబంలా ఉండాలని ఉప ముఖ్యమంత్రి సూచిస్తుంటారని కృష్ణతేజ ఉద్ఘాటించారు. ప్రభుత్వ లక్ష్యాలను, ఉప ముఖ్యమంత్రి ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకొని ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని, మరింత ప్రగతి సాధించాలని సూచించారు. సమీక్షలో భాగంగా గ్రామీణాభివృద్ధి పరిధిలో ఎక్కువ పనులు చేపట్టడంతో పాటు, లక్ష్యాలను చేరుకున్న అధికారులను, ప్రోపర్టీ ట్యాక్స్ వసూలు, ఇతర కార్యకలాపాల్లో బాగా పనిచేసిన పంచాయతీ కార్యదర్శులను అందరిచేత చప్పట్లు కొట్టించి అభినందించారు. విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాలకు చెందిన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో శనివారం వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో సమీక్ష సమావేశం నిర్వహించిన కమిషనర్ కృష్ణతేజ వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు. మండలాల వారీగా సమీక్ష నిర్వహించి ఒక్కొక్కరిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో ఎలాంటి అలసత్వం తగదని హెచ్చరించారు. ప్రతి అధికారి మరింత బాధ్యతతో పనిచేస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఫిబ్రవరి 15నాటికి అన్ని రకాల ప్రాపర్టీ పన్నుల వసూళ్లను పూర్తి చేయాలని ఆదేశిస్తూ, ఆదాయ వనరుల బలోపేతానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను ఎటువంటి ఆలస్యం లేకుండా వేగవంతంగా ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలన్నారు. అలాగే మధ్యలో నిలిచిపోయిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోపు అన్ని రకాల సాంకేతిక ప్రక్రియలు ముగించి, పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులు తప్పనిసరిగా సమర్పించాలని చెప్పారు. బాగా పనిచేసే వారికి ఎల్లప్పుడూ ప్రోత్సాహం ఉంటుందని, అలాగే నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కూడా క్రమశిక్షణా చర్యలు ఉంటాయని కృష్ణతేజ సుతిమెత్తగా హెచ్చరించారు. సమీక్ష సమావేశం అనంతరం విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రభుత్వ లక్ష్యాల సాధనలో కీలక పాత్ర పోషించిన అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు కమిషనర్ కృష్ణతేజ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. జెడ్పీ సీఈవో పి. నారాయణమూర్తి, డిప్యూటీ సీఈవో రాజ్ కుమార్, విశాఖపట్టణం డీపీవో శ్రీనివాసరావు, అల్లూరి సీతారామరాజు జిల్లా డీపీవో చంద్రశేఖర్, పలువురు ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మద్దిలపాలెం ఐటి హిల్స్‌కు అదనంగా మరో రెండు బస్సులు






**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి.**
మద్దిలపాలెం డిపోలో ఐటీ ఎంప్లాయిస్ రవాణా సౌకర్యార్థం విశాఖపట్నం లోని పలు ప్రాంతాలనుండి మధురవాడ ఐటీ హిల్స్ కు ఇప్పటివరకు నడుపుతున్న 8 బస్సులకు అదనంగా 2 ప్రత్యేక బస్సులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తొలి దశలో 2024 అక్టోబర్ 21 నుండి 4 బస్సులను నడపడమైనదని, రెండవ దశలో మరో నాలుగు బస్సులను 2025 మే 17 నుండి నడుపుతున్నామని, దీని వలన సంవత్సరానికి సుమారు రూ.1,29,85,056/- వరకు ఐ.టి. ఎంప్లాయీస్ లబ్ది పొందుతున్నారని తెలిపినారు. అలాగే, ఐ.టి. హిల్స్ ఎంప్లాయిస్ సంఖ్య పెరుగుతూ ఉండడం వలన, ఈ8 బస్సులకు అదనముగా మరో 2 బస్సులను నడుపుటకు ఏర్పాటు చేయడమైనది. ఈ 2 బస్సులలో ఒక బస్సును కొత్తవలస నుండి, రెండవ బస్సును విజయనగరం నుండి మధురవాడ ఐ.టి. హిల్స్ కు నడపడం జరుగుతున్నదన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, విశాఖపట్నంను ఐ.టి. హబ్ గా రూపొందించే కృషిలో దేశంలోనే నెంబర్ వన్ పొజిషన్ లో నిలుపుటకు తీసుకుంటున్న నిర్ణయాలలో భాగంగా, విశాఖపట్నం మరియు విజయనగరం లో గల వివిధ ప్రాంతాలనుండి మధురవాడ ఐ.టి. హిల్స్ కు ప్రత్యేక బస్సులను నడుపుచున్నామన్నారు. ప్రజలకు మరింత రవాణా సౌకర్యం కల్పించేందుకుగాను, రాష్ట్ర వ్యాప్తంగా 700 ఎలక్ట్రికల్ బస్సులను 4లో

## జిల్లా జర్నలిస్ట్‌ల క్రికెట్ విజేత గాజువాక

- బహుమతులు అందజేసిన విశాఖ ఫార్మా సిటీ ఎండీ డా. పి. పి. లాల్ కృష్ణ.
- జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ ఫైనల్‌లో గాజువాక జర్నలిస్ట్ ల జట్టు ఘన విజయం
- పరవాడ జట్టు గట్టి పోరాటం -- ప్రేక్షకులను ఉత్కంఠలో ఉంచిన మ్యాచ్





విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి : జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్‌లో భాగంగా గాజువాక ఆతిధ్య పరవాడ జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ అత్యంత ఉత్కంఠభరితంగా సాగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన గాజువాక జట్టు నిర్ణీత ఓవర్లలో 131 పరుగులు చేసి ప్రత్యర్థి జట్టుకు సవాల్ విసిరింది. లక్ష్య ఛేదనలో దిగిన పరవాడ జట్టు 10 ఓవర్లులో 114 పరుగులు చేసి గాజువాక జట్టుకు గట్టి పోటీ ఇచ్చింది. చివరి వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో పరవాడ ఆటగాళ్ల పోరాట స్ఫూర్తి ప్రేక్షకుల ప్రశంసలు పొందింది. అయితే చివరికి గాజువాక జట్టు ఆధిపత్యం చెలాయించి ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించింది. సెమీ ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన రాజును 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'గా ప్రకటించగా, ఫైనల్ మ్యాచ్‌లో అత్యుత్తమ ఆటతీరుకు అమిత్ 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'గా అండ్ మ్యాన్ అఫ్ ది మ్యాచ్ మ్యాన్ అఫ్ ది సిరీస్ ఎంపిక చేశారు. ఫైనల్ మ్యాచ్‌లో గాజువాక జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన ఆటగాళ్లుగా రవికిరణ్, సంతోష్, అమిత్, కట్టా మహేష్, గంగాధర్, రాజు మింది, రాజు, జోగ రాజు, అప్పు, నర్సింగ్, కేకేరాజు, బొట్టా శ్రీను నిలిచారు. జట్టు సభ్యుల సమిష్టి కృషి, క్రమశిక్షణతో కూడిన ఆటతీరు గాజువాక జట్టుకు టైటిల్‌ను అందించిందని క్రీడాభిమానులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో విశాఖ ఫార్మాసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా"పి.పి. లాల్ కృష్ణ, డీజీఎం గిరిధర్ రావు భక్షి, ఆప రేషన్స్ జిఎం, మాధవ్, హెచ్ ఆర్ లైసెనింగ్ ఎర్రయ్య, రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డా"శ్రీకాంత్ విశాఖ ఫార్మసిటీ ప్రతినిధులు మూర్తి, భరత్, రాంకీ ఫౌండేషన్ సిబ్బంది రాజేశ్వరి, శ్రీనివాస్ రెడ్డి ,పరవాడ జర్నలిస్టుల స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ లోకేష్ ,ఎమ్ డి. రాజు పాల్గొన్నారు.

## గజదొంగ అచ్చి మహేష్ రెడ్డి అరెస్ట్..

1వ పేజి తరువాయి)
నగర పోలీసు కమిషనర్ ప్రజలకు ఈ క్రింది జాగ్రత్తలు సూచించారు:ఇళ్లకు బలమైన తాళాలు వేసుకోవాలి, వీలైతే స్మార్ట్ లాక్స్ వాడాలి. బంగారం, నగదును ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవాలి. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఊరికి వెళ్లేటప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలి లేదా ఎల్ హెచ్ ఎం ఎస్ యాప్ ఉపయోగించాలి. ఇళ్ల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం దొంగతనాల నివారణకు తోడ్పడుతుందన్నారు.



**గొలుగొండ ఫిబ్రవరి 7మనం న్యూస్ :**గొలుగొండ మండలం జోగంపేట గ్రామంలో గౌరీ పరమేశ్వరులు ఉత్సవాలు గ్రామ పెద్దలు ఉత్సవ కమిటీ, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. విద్యుత్ దీపాలుతో ఘనంగా అలంకరించారు. ఉత్సవం సందర్భంగా మండల స్థాయి సెటిల్ పోటీలు ఏర్పాటు చేశారు .ఈ పోటీలను తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అప్పలనాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, గ్రామ పెద్దలు, యూత్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లక్కవరపుపేటలో రూ.32 లక్షలతో అదనపు కార్యాలయ భవనానికి శంకుస్థాపన

## -కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన ఎంపీపీ సర్పంచ్



**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 7 మనం ప్రతినిధి :** మండలంలో లక్కవరపుపేట పంచాయతీలో గ్రామాభివృద్ధి దిశగా కీలక నిర్ణయం తీసుకుంటూ అదనపు పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సుమారు రూ.32 లక్షల వ్యయంతో నిర్మించబోయే ఈ భవనం గ్రామ ప్రజలకు మరింత సమర్థవంతమైన పరిపాలనా సేవలు అందించడంలో కీలక పాత్ర పోషించనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు అవసరమైన సేవలు ఒకేచోట వేగంగా అందాలనే ఉద్దేశంతో ఈ అదనపు కార్యాలయ భవనాన్ని నిర్మిస్తున్నామని చెప్పారు. పంచాయతీ పరిపాలన బలోపేతం కావడంతో పాటు ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి కోసం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఎంపీపీ బోయిన కుమారి సర్పంచ్ వీరేంద్ర ప్రసాద్ కూటమి నాయకుడు బొండ్ల చిరంజీవి ముహూర్తపు కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పెరుగుతున్న జనాభా మరియు పరిపాలనా అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనపు కార్యాలయం నిర్మాణం అత్యవసరమైందని పేర్కొన్నారు. భవనం పూర్తయిన తర్వాత సిబ్బందికి మెరుగైన వసతులు లభించడంతో పాటు ప్రజలకు సేవలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బొబ్బిలి లక్ష్మణ్,టీడీపీ నాయకుడు శెట్టి రామారావు, ఎంపీటీసీ సత్యనారాయణ, వార్డు సభ్యులు, పీసా కమిటీ సభ్యులు, కూటమి నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి ఈ అదనపు కార్యాలయ భవనం ఒక మైలురాయిగా నిలుస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# రీ-సర్వే రికార్డులను సరిచూసుకోవాలి

## పట్టాదారులకు ఆర్డీఓ లోకేశ్వరరావు



**హుకుంపేట,మనం ప్రతినిధి ఫిబ్రవరి 7:** జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ల ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాల్లో రీ-సర్వే ప్రక్రియ అనంతరం పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీకి అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం నీలమ్మ పుట్టు గ్రామంలో ఆర్.డి.ఓ ఎం.వి.ఎస్. లోకేశ్వరరావు క్షేత్రస్థాయిలో పర్యటించి, రైతులకు అందుతున్న సేవలను పరిశీలించారు.?పాసు పుస్తకాలు తుది ముద్రణకు వెళ్లేముందు, రైతులకు ఎటువంటి ఇబ్బ ందులు కలగకూడదనే ఉద్దేశంతో అధికారులు డ్రాఫ్ట్ పాసు పుస్తకాలను ప్రదర్శిస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్.డి.ఓ మాట్లాడుతూరైతులు తమ పేరు, భూమి విస్తీర్ణం, సర్వే నంబర్లు వంటి వివరాలను డ్రాఫ్ట్ కాపీల్లో క్షుణ్ణంగా సరిచూసుకోవాలి. వివరాలన్నీ సరిగ్గా ఉన్నాయని నిర్ధారి ంచుకున్న తర్వాతే ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో సిబ్బందికి ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేయాలని ఆదే శించారు. నీలమ్మ పుట్టు గ్రామంలో పర్యటించిన సమయంలో, ఆర్.డి.ఓ నేరుగా పట్టాదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రీ-సర్వే వల్ల భూముల సరిహద్దుల విషయంలో స్పష్టత వస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.?ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ తో పాటు స్థానిక డిప్యూటీ తహసీల్దార్, వి.ఆర్.ఓ సర్వేయర్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాల నిర్వహణపై తహసీల్దార్ కీలక సూచనలు

## ఈ-కేవైసీ పూర్తి చేయాలని ఆదేశం...ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్‌పై లబ్ధిదారులకు అవగాహన కల్పించండి :తహసీల్దార్



**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 7 మనం ప్రతినిధి :** మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాల యంలో ఫెయిర్ ప్రైస్ (ఎఫ్‌పీ) షాప్ డీలర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా రేషన్ దుకాణాల నిర్వహణలో పాటించాల్సిన విధానాలపై తహసీల్దార్ పలుకీలక సూచనలు చేశారు .ముందుగా, ఇప్పటికీ ఈ-కేవైసీ పూర్తి చేయని లబ్ధిదారులను గుర్తించి వెంటనే వారి ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని డీలర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వ పథకాల ప్రయో జనాలు పొందేలా ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ వ్యవస్థపై రేషన్ లబ్ధిదారులకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. సరుకుల పంపిణీ సమయంలో ఫీడ్‌బ్యాక్ ప్రాముఖ్యతను వివరించి, కాల్స్ వచ్చినప్పుడు సరైన విధంగా స్పందించేలా ప్రజలను చైతన్యపరచాలని డీలర్లకు సూచించారు. రేషన్ దుకాణాలు ప్రభుత్వం నిర్దేశించిన సమయాల్లో తప్పనిసరిగా తెరిచి ఉంచాలని, సరుకులు సకాలంలో అందుబాటులో ఉండేలా చూడాలని తహసీల్దార్ ఆదేశించారు. పంపిణీ సమయంలో సరైన తూకం పాటిస్తూ పారదర్శకంగా వ్యవహరించాలని, ఎలాంటి ఫిర్యాదులకు తావు లేకుండా సేవలు అందించాలని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బ ందులు కలగకుండా బాధ్యతాయుతంగా పనిచేస్తేనే ప్రజా పంపిణీ వ్యవస్థపై నమ్మకం పెరుగుతుందని తహసీల్దార్ పేర్కొన్నారు. సమావేశంలో సంబంధిత అధికారులు, ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్లు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వే

**చోడవరం : మనం ప్రతినిధి : ఫిబ్రవరి 07:** వాట్సాప్ గవర్నెన్స్ మండలంలోని గాంధీ గ్రామం పంచాయతీలో ఎంపీడీవో సీతారామస్వామి ఆధ్వర్యంలో డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వాట్సాప్ గవర్నెన్స్, ఐవీఆర్ఎస్ కాల్స్ పై అవగాహన కల్పించారు. పంచాయితీకి ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి, గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. గాందీ గ్రామం, నరసయ్య పేట, అంకుపాలెం, గౌరీపట్నం పంచాయతీల్లో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంత గాంధీ గ్రామం పంచాయతీ కార్యదర్శి కమల్ కుమార్, సతీష్ కుమార్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మద్దిలపాలెం ఐటి హిల్స్‌కు అదనంగా మరో రెండు బస్సులు

3వ పేజీ తరువాయి

కొనుగోలుచేయనున్నట్లు, దానిలో భాగంగా 100 ఎలక్ట్రికల్ బస్సులను విశాఖపట్నం జిల్లా కి కేటాయిస్తున్నట్లు తెలిపారు.స్త్రీ శక్తి (మహిళల ఉచిత ప్రయాణ సౌకర్యం) పథకంలో భాగంగా, అత్యధిక మహిళలకు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడంలో విశాఖపట్నం జిల్లా, రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని తెలియజేసినారు. అదేవిధంగా ఏ.పి.యస్.ఆర్.టి.సి, విశాఖపట్నం జిల్లాలో సంక్రాంతి పండుగ స్పెషల్ ఆపరేషన్ లో భాగంగా సుమారు 1105 బస్సులను నడిపి, అత్యధిక ఆదాయం తీసుకువచ్చిన అన్ని డిపోలలో కండక్టర్ల, డ్రైవర్లకు బస్సులను ఎప్పటికప్పుడు నిర్వహణ చేస్తూ మంచి కండిషన్ గల బస్సులను అందించిన మెకానిక్ సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేసి వారికి అభినందనలు తెలిపారు.ప్రభుత్వ ఆదేశాలతో ఏ.పి.యస్.ఆర్.టి.సి, విశాఖపట్నం జిల్లాలో అర్హులైన వివిధ కేటగిరీలలో (కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్ లు) పదోన్నతి పొందిన ఉద్యోగులకు పదోన్నతా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి భరత్ , యమ్.ఎల్.ఏ.లు వెలగపూడి రామకృష్ణ బాబు , మీ పి. విష్ణు కుమార్ రాజు , ఆర్.టి.సి. జోనల్ చైర్మెన్ దొన్ను దొర, ఏ.పి.ఈ.డి.బి. మేనేజర్ (ఐ.టి) శ్రీమతి పి. కీర్తన ఆనంద్ , ఏ.పి.యస్.ఆర్.టి.సి. విజయనగరం జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. విజయగీత , విశాఖపట్నం జిల్లా ప్రజా రవాణా అధికారి బి.అప్పలనాయుడు , డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ జి. సత్యనారాయణ, డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ ఏ.గంగాధర రావు , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సివిల్) కె. వి. అరుణ్ కుమార్ , పర్సనల్ ఆఫీసర్ జె. తిరుపతి, అకౌంట్స్ ఆఫీసర్ కుమారి వి. వంశీ మోహిని, డిపో మేనేజర్లు, సూపర్వైజర్లు, ఉద్యోగ సంఘాల నాయకులు, అనేక మంది సిబ్బంది పాల్గొన్నారు.

# ఏ ఎస్ ఆర్ జిల్లాలో ఆశా కార్యకర్తల భర్తీకి నోటిఫికేషన్

**పాడేరు, మనం బ్యూరో ఫిబ్రవరి 07 :** అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు, పోలవరం పరిధిలోని ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్తల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఒక ప్రకటనలో వివరాలను వెల్లడించారు. అర్హు లైన అభ్యర్థులు తమ దరఖా స్తులను సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీ సర్‌కు స్వయంగా అందజేయాల్సి ఉంటుంది. దరఖాస్తులను సమర్పించడానికి ఫిబ్రవరి 7 నుండి ఫిబ్రవరి 20, 2026 వరకు గడువు పొందుపరిచారు. ఫిబ్రవరి 23న జిల్లా అధికారిక వెబ్‌సైట్ లో ఉంచబడుతుంది. ప్రొవిజనల్ జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఫిబ్రవరి 24 నుండి ఫిబ్రవరి 26 లోపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యా లయంలో సమర్పించాలి. ఈ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన ఎటువంటిఫిర్యాదులనైనా కేవలం వైద్య ఆరోగ్య శాఖ కార్యా లయం లోనే తెలియ జేయాలి. ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ కార్యాలయంలో గానీ, జిల్లా కలెక్టర్ కార్యా లయంలో గానీ ఎటువంటి ఫిర్యా దులు స్వీకరించబడవు. పూర్తి వివరాల కోసం అభ్యర్థులు జిల్లా వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

# జనసేన మండల ప్రధాన కార్యదర్శి చొరవతో త్రాగునీరు



**పెదబయలు, మనం ప్రతినిధి:** అల్లూరి సీతారామరాజు జిల్లా, పెదబయలు మండలం పెదకోడాపల్లి పంచాయతీ, బంగారు పుట్టు గ్రామస్తులు త్రాగునీటి, కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయం తెలిసి, జనసేన మండల ప్రధాన కార్యదర్శి సెగ్గె రామారావు, ప్రత్యేక చొరవ తీసుకొని పంచాయతీ నిధులు ద్వారా మంచినీటి కోసం ఊట బావి వద్ద మారమ్మతు పనులు కోసం శంఖుస్థాపన చేసారు. అందుకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి జనసేన పంచాయతీ ఇంచార్జి, కొండపల్లి మత్యరాజు, ఉల్లి రాజు బాబు, కొర్ర రమేష, మాజీ సర్పంచ్ వంతాల కమలాకర్, బంగారం పుట్టు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వికటించిన అల్పాహారం

## - 80 మంది విద్యార్థులు అస్వస్థత

### హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంపై తల్లిదండ్రుల బెంబేలు



మారేడుమిల్లి మనం న్యూస్ : మారేడుమిల్లి సున్నంపాడు పంచాయతీ దేవరపల్లి ప్రభుత్వ సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలో శనివారం ఉదయం వడ్డించిన అల్పాహారం వికటించి 80 మంది విద్యార్థులు ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యారు. అకస్మాత్తుగా కడుపు నొప్పి, వాంతులు, తల తిరగడం వంటి లక్షణాలు కనిపించడంతో విద్యార్థులు ఒక్కొక్కరుగా కూలిపోతుండటంతో హాస్టల్‌లో కలకలం రేగింది. తక్షణం స్పందించిన యాజమాన్యం 18 మందిని మారేడుమిల్లి ప్రాథమిక ఆసుపత్రికి, 62 మందిని రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించింది. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. విద్యార్థులు ఉదయం తిన్న ఇడ్లీ--బొంబాయి చట్నీ సరిగా ఉడకకపోవడంతోనే ఆహారం వికటించిందని తెలిపారు. గత రోజు కూడా ఇద్దరు విద్యార్థులు ఇదే సమస్యతో ఆసుపత్రిలో చేరిన విషయం తల్లిదండ్రుల్లో తీవ్రమైన ఆందోళన కలిగిస్తోంది. పాఠశాలలో మొత్తం 257 మంది విద్యార్థులు ఉండగా వారిలో 80 మంది ఒకేసారిగా ఫుడ్ పాయిజన్‌కు గురవడం వ్యవస్థలోని తీవ్రమైన నిర్లక్ష్యాన్ని బయటపెట్టింది. సమాచారం అందుకున్న రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీషాదేవి వెంటనే ఆసుపత్రులకు వెళ్లి బాధిత విద్యార్థులను పరామర్శించారు. వైద్యులను అడిగి వారి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకుని అవసరమైన చికిత్స అందించాలంటూ ఆదేశాలు ఇచ్చారు. అనంతరం పాఠశాలను సందర్శించి వంటశాలను, పిండిపదార్థాలను, త్రాగునీటి వనరులను పరిశీలించి ఆహార నాణ్యత పూర్తిగా లోపించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వంట సిబ్బందిని ప్రశ్నించిన ఎమ్మెల్యే, "ఉడకపోయిన అల్పాహారం ఎందుకు పెట్టారు? పిండిపదార్థాలు కాలం చెల్లినవా? లేక కల్తీ పదార్థాల వాడకమా?" అంటూ నిలదీశారు. విద్యార్థుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహిస్తే ఎవరైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రి వద్దకు చేరుకున్న తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, హాస్టల్‌లో మౌలిక సదుపాయాలు లేవని, మరుగుదొడ్ల పరిస్థితి దారుణంగా ఉందని, మెనూ అమలు జాడ లేదని ఆరోపించారు. "మా పిల్లలకు ఏదైనా జరిగి ఉంటే ప్రాణం ఎవరు తిరిగి ఇస్తారు?" అంటూ విలపించారు. మన్యం ప్రాంతంలోని గిరిజన హాస్టల్స్ చాలా చోట్ల ఇదే పరిస్థితి ఉందని, ఉన్నతాధికారులు కఠినంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో దూదేకుల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సుభాని, టిడిపి మండల అధ్యక్షులు గురుకు శేషు కుమార్, జనసేన మండల అధ్యక్షులు దుర్గ ప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు బీశెట్టి అప్పాజీ, సన్యాసిరెడ్డి, శ్రీనుబాబు, సర్పంచ్ వెలుగురి చిన్నరెడ్డి, పొడియం కన్నాపుదొర, సూర్యనారాయణ రెడ్డి, కురసం బాపన్న దొర, డీడీ రుక్మాండయ్య, డీఎంహెచ్ఓ సరిత తదితరులు పాల్గొన్నారు.

# వాహన తనిఖీల్లో గంజాయి పట్టివేత

## ఇద్దరు అరెస్ట్.. ఇద్దరు పరారీ



**ఎటపాక మనం న్యూస్:** మండల పరిధిలోని శనివారం ఉదయం నెల్లిపాక శివారు ప్రాంతంలో నేషనల్ హైవే పై ఎస్ఐ అప్పలరాజు వారి సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా గంజాయితో ఉన్న ఒక ఆటో పట్టుబడింది. సిఐ కన్నపరాజు తెలిపిన వివరాలు ప్రకారం దాని విలువ 75000 రూపాయలు ఉంటుందని వారిని విచారించగా ఒరిస్సా రాష్ట్రం నుంచి తెలంగాణకు సరఫరా చేస్తున్నారని అన్నారు. కోదాడ మండలానికి చెందిన అడపా రాకేష్ సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలానికి చెందిన కణితి సాయిరాం పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసామని మరో ఇద్దరు పరార్ లో ఉన్నారని తెలిపారు .ఎవరైనా గంజాయి సేవించిన యువత గంజాయి మరియు మత్తు పదార్థాలకు వంటికి దూరంగా ఉండాలని వారి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దనీ అన్నారు.

# మనసున్న మాస్టారు పవన్‌కు ఘన సత్కారం

## పేద విద్యార్థుల కోసం సేవలు...గ్రామాభివృద్ధికి అంకితభావం



**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 7 మనం ప్రతినిధి :** మండలంలో పరమసింగవరం గ్రామంలో సేవాభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు పవన్‌కు మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు శనివారం ఘనంగా సత్కారం నిర్వహించారు. విద్యార్థుల సంక్షేమం, గ్రామాభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషి అందరి ప్రశంసలు అందుకుంటోంది. పరమసింగవరం గ్రామంలోని పరిస్థితులను చూసి చలించిపోయిన పవన్, పేద విద్యార్థులు సరైన దుస్తులు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించారు. వెంటనే స్పందించి సుమారు 100 మంది ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసి వారి ముఖాల్లో చిరునవ్వులు పూయించారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి అవసరమైన ప్రాథమిక సదుపాయాలు కల్పించాలనే సంకల్పంతో ఆయన ముందుకు సాగుతున్నారు. గ్రామంలో విద్యుత్ సౌకర్యం లేక ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించిన ఆయన, సంబంధిత అధికారులతో చర్చించి గ్రామానికి కరెంటు సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా, గ్రామంలో పాఠశాల నిర్మాణం అత్యవసరమని భావించి నిరంతరం కృషి చేయడంతో అధికారులు స్పందించి సుమారు రూ.14 లక్షల వ్యయంతో పాఠశాల భవనం నిర్మాణానికి ముందుకు రావడం విశేషం. గ్రామాభివృద్ధి లక్ష్యంగా ఆయన చేస్తున్న సేవలు పత్రికల్లో వరుస కథనాలుగా వెలువడుతూ ప్రజల మన్ననలు పొందుతున్నాయి. "సహాయం చేయాలనే తపన ఉంటే మార్పు సాధ్యమే" అని పవన్ పేర్కొంటూ, ఈ సత్కారం తనకు మరింత బాధ్యతను గుర్తుచేస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సత్కార కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ, పవన్ సేవాభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు, సంఘాల నేతలు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# గిరిజన బాలికల హాస్టల్ కోసం మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం

## పాడేరు టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ చిటికెల రాము విజ్ఞప్తి



**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 7 మనం ప్రతినిధి :** మండలంలో గిరిజన బాలికల విద్యాభ్యాసానికి అవసరమైన వసతి సౌకర్యాల కల్పన కోసం పాడేరు తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ చిటికెల రాము రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలసి వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో అప్పర్ సీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న గిరిజన బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. చిటికెల రాము వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ జూనియర్ కళాశాల ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకు బాలికలకు హాస్టల్ సౌకర్యం లేకపోవడం పెద్ద సమస్యగా మారింది. దూర ప్రాంతాల నుండి విద్యార్థినులు ప్రతిరోజూ ప్రయాణం చేయాల్సి రావడం, సరైన వసతి లేక చదువుపై దృష్టి పెట్టలేకపోవడం వంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కొందరు విద్యార్థినులు భద్రతా సమస్యల కారణంగా విద్యను మధ్యలోనే విరమించే పరిస్థితులు ఏర్పడుతున్నాయని కూడా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గిరిజన బాలికల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని త్వరితగతిన హాస్టల్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాము విజ్ఞప్తి చేశారు. హాస్టల్ ఏర్పాటు జరిగితే విద్యార్థినులకు సురక్షిత వాతావరణం కల్పించబడటంతో పాటు ఉన్నత విద్యకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. గిరిజన ప్రాంతాల్లో విద్యా అవకాశాలను మెరుగుపరచాలంటే ఇలాంటి ప్రాథమిక సదుపాయాలు అత్యంత అవసరమని స్థానికులు కూడా భావిస్తున్నారు. మంత్రి దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లడం పట్ల పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరాపుఅచ్చెన్నాయుడు చొరవ ఫలితంగా

## పల్లె దారులకు పండుగొచ్చింది



**టెక్కలి ఫిబ్రవరి 7 మనం న్యూస్** : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న టెక్కలి నియోజక వర్గంలో అభివృద్ధి పరుగులు తీస్తుంది. 20 నెలల కాలంలో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తూ సత్ఫలితాల సాధనలో ముందంజలో ఉంది. మంత్రి అచ్చెన్నాయుడు నేతృత్వంలో టెక్కలి నియోజక వర్గంలో నాలుగు మండలాల పరిధిలో గ్రామీణ రహదారులకు మహర్దశ రానుంది. నాడు వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అస్తవ్యస్తంగా ఉన్న రహదారుల విషయమై జరిగిన ఆందోళనలు అన్నీ ఇన్నీ కావు. ప్రజలు నిత్యం రాకపోకలు సాగించే రహదారులు ఛిద్రమై ప్రమాదాలకు నిలయంగా మారాయి. కూటమి ప్రభుత్వం పాలనా పగ్గాలు అందుకున్నాక రహదారులపై దృష్టి పెట్టింది. నియోజక వర్గంలో నాలుగు మండలాల గ్రామాల పరిధిలో అనుసంధాన రహదారులకు ప్రభుత్వం22 కోట్ల రూపాయలు మంజూరు చేయడం శుభపరిణామం. మొత్తం 25 బీటీ రహదారులు నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తత్ ఫలితంగా పల్లెల రహదారుల పునర్నిర్మాణంతో ప్రయాణికుల కష్టాలు తీరనున్నాయి. పల్లెల ముఖచిత్రం మార్పు, ప్రగతి అన్నవి సాధ్యమై సానుకూల ఫలితాలు కనపడనున్నాయి. ఇందుకు తగ్గ రీతిలో యంత్రాంగాన్ని సమన్వయ పరుస్తూ మంత్రి అచ్చెన్నాయుడు తీసుకుంటున్న చొరవ కారణంగా టెక్కలి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు ఇకపై మరింత జోరందుకుని, ఇక్కడి గ్రామీణ రహదారులకు మహర్దశ రానుంది...

# ప్రభుత్వ వసతి గృహాల్లో 10 విద్యార్థుల శత శాతం ఉత్తీర్ణతకు కృషి సాంఘిక సంక్షేమాధికారి వి.గోపినాధ్.



**చోడవరం : మనం ప్రతినిధి ఫిబ్రవరి 07:** ప్రభుత్వ వెనుక బడిన తరగతుల వసతి గృహాల్లో ఈ ఏడాది పది పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థుల సతశాతం ఉత్తీర్ణతకు కృషి చేస్తున్నట్లు చోడవరం వెనుక బడిన తరగతుల సంక్షేమాధికారి (ఏ.ఎస్.డబ్ల్యూ) వి.గోపి నాథ్ శనివారం మీడియాకు తెలియజేశారు. చోడవరం ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ పరిధి లో మాడుగుల, కె.కోటపాడు, కొరువాడ, చీడికాడ, చోడవరం మండలాల్లో మొత్తం 15 బీసీ వసతి గృహాలు ఉన్నాయని, వాటిలో 998 విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. ఈ ఏడాది పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే వారిలో 164 మంది విద్యార్థులు ఉన్నారని, వారిలో సి గ్రేడ్ విద్యార్థులు 18 మంది ఉన్నట్లు గుర్తించామన్నారు. వెనుకబడిన వారి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఈ ఏడాది పది పరీక్షల్లో విద్యార్థుల శతశాతం ఉత్తీర్ణతకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# బాల్య వివాహ రహిత సమాజమే లక్ష్యం మాడుగులలో ఐసీడీఎస్ భారీ అవగాహన సదస్సు



**మాడుగుల, మనం ప్రతినిధి :** బాల్య వివాహాలను వేళ్లతో సహా నిర్మూలించి, ఆడపిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించడమే లక్ష్యంగా అనకాపల్లి జిల్లా మాడుగులలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో భారీ అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వేదికగా జరిగిన ఈ సమావేశంలో మాడుగుల మరియు చీడికాడ మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లకు ప్రత్యేక శిక్షణ మరియు దిశానిర్దేశం చేశారు.

**అంగన్‌వాడీలే గ్రామాలకు రక్షణ కవచాలు...**ఈ సందర్భంగా ఐసీడీఎస్ అధికారులు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఒక రక్షణ కవచంలా పనిచేయాలని పిలుపునిచ్చారు. “బేటి బచావో – బేటి పడావో” కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లల సంరక్షణ, వారి చదువు ప్రాముఖ్యతను వివరించారు. గ్రామాల్లో ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగే సూచనలు కనిపిస్తే వెంటనే గుర్తించి, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇవ్వాలని సూచించారు.

**సామాజిక మార్పు కోసం ప్రతిజ్ఞ...**సమావేశం అనంతరం సిడిపిఓ ఎర్రయమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు బస్టాండ్ ఆవరణ వరకు ర్యాలీ నిర్వహించారు. సామాజిక మార్పు కోసం, బాల్య వివాహాల నిర్మూలన కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

**సిడిపిఓ ఎర్రయమ్మ గారి కీలక సూచనలు:**


తక్షణ సమాచారం: రహస్యంగా వివాహ ప్రయత్నాలు జరిగితే వెంటనే అధికారులకు లేదా చైల్డ్ లైన్ నంబర్లకు సమాచారం అందించాలి.

అవగాహన: బాల్య వివాహాల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, చట్టపరమైన శిక్షల గురించి తల్లిదండ్రులకు వివరించాలి.

నిఘా: గ్రామాల్లో నిరంతరం నిఘా ఉంచి బాల్య వివాహాలను అడ్డుకోవాలి. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు ఈశ్వరి, రమణి, ఆశినా, చినమ్మలు, ఐసీడీఎస్ సిబ్బంది మరియు రెండు మండలాల అంగన్‌వాడీ టీచర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## మండల అధికారులు, ఎంపీడీవో కె. అప్పారావు, తహసీల్దార్ కె. రమాదేవి, మండల ప్రత్యేక అధికారి శివప్రసాద్



**మాడుగుల, మనం ప్రతినిధి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) లక్ష్యం నెరవేరాలని, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కారం చూపాలని మండల ప్రత్యేక అధికారి శివప్రసాద్ అధికారులను ఆదేశించారు. శనివారం మాడుగుల తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీడీవో కె. అప్పారావు, తహసీల్దార్ కె. రమాదేవిలతో కలిసి ఆయన వివిధ శాఖల అధికారులతో మండల స్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం! ఈ సమావేశంలో ఎంకోడూరు గ్రామకంఠం భూమిలో జరుగుతున్న ఒక అక్రమ నిర్మాణంపై వచ్చిన ఫిర్యాదు ప్రధాన చర్చాంశమైంది. నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతులు లేకుండా ఇల్లు నిర్మిస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రత్యేక అధికారి, దీనిపై తక్షణమే విచారణ జరిపి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అనుమతులు లేని నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. అధికారులకు శివప్రసాద్ దిశానిర్దేశం:సమావేశంలో ప్రత్యేక అధికారి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు:క్షేత్రస్థాయి విచారణ: ఫిర్యాదు అందగానే కార్యాలయంలో కూర్చోకుండా, అధికారులు స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి వాస్తవాలను పరిశీలించాలి శాఖల సమన్వయం: రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్ శాఖలు ఒక టీమ్‌లా పనిచేసి క్లిష్టమైన భూవివాదాలను పరిష్కరించాలి. గడువులోగా పరిష్కారం: గ్రీవెన్స్‌లో అందిన ప్రతి దరఖాస్తును నిర్దేశిత గడువులోగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలి. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు: ప్రభుత్వ భూముల రక్షణలో గానీ, సామాన్యుల సమస్యల పరిష్కారంలో గానీ నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ”ప్రతి ఫిర్యాదు వెనుక ఒక సామాన్యుడి ఆశ ఉంటుంది. ఆ సమస్యను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పరిష్కరించినప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది.” – శివప్రసాద్, మండల ప్రత్యేక అధికారి. పాల్గొన్న వారు: ఈ సమీక్షా సమావేశంలో డిటి రాజా, స్థానిక పోలీస్ అధికారులు, వివిధ శాఖల మండల స్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవరాపల్లిలో విద్యాంజలి 2.0 శిక్షణా కార్యక్రమం


**దేవరాపల్లి మనం ప్రతినిధి:** మండలం లో విద్యాంజలి 2.0 శిక్షణా కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారులు,సిహెచ్, ఉమా, వి, ఉషారాణి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుకు . విద్యాంజలి కార్యక్రమం పాఠశాలల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగం అని, ప్రతి ఒక్క పౌరుడు విద్యాంజలి వెబ్ పోర్టల్ లో రిజిస్టర్ కావాలని తెలియజేశారు. అవసరమైన వస్తువులను, సర్వీసెస్ ని , అసెట్స్ ని పోర్టల్ లో నమోదు చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు .



# జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం

♦అభివృద్ధిపై ప్రతీనెలా సమీక్షా సమావేశాలు

♦రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**మనం న్యూస్** విజయ నగరం: జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో నిలి పేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర చిన్న సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమలు, పేదరిక నిర్మూలన, ఎన్నారై సాధికారతా సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. 20 సూత్రాల కార్యక్రమంపై సమీక్ష అనంతరం శని వారం ఆయన కలెక్టరేట్లో మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం పాలనను పర్య వేక్షిస్తూ, త్రాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలు, రెవెన్యూ సేవలు తదితర రంగాల్లో ర్యాంకులు కేటాయిస్తు, అబి . వృద్దిలో జిల్లాల మధ్య అంతర్గత పోటీ పెడుతున్నారని అన్నారు. అదేవిధంగా ఐవిఆర్ఎస్ సర్వే ద్వారా ప్రజాబి .ప్రాయాన్ని నిత్యం తెలుసుకుంటున్నారని అన్నారు. అంతేకాకుండా ప్రతీ మూడు నెలల కోసారి కలెక్టర్లతో సమావేశాలను నిర్వహిస్తూ జిల్లాల ప్రగతిపై సమీక్షిస్తున్నారని తెలిపారు. వాటికి అనుగుణంగా జిల్లా ర్యాంకును మెరుగు పరిచేందుకు తమవంతు కృషి చేస్తున్నామని చెప్పారు. దీని కోసం ప్రతీనెలా జిల్లాలో సమీక్షా సమావేశాలను నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు చెప్పారు. జిల్లాలో మును పెన్నడూ లేనివిధంగా గతం కంటే 40శాతం అధికంగా, ఈ ఏడాది సుమారు 4.53 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, అంతేకాకుండా 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేశామని చెప్పారు. ధాన్యం కొనుగోలు పట్ల రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. విద్యార్థుల మధ్యాహ్న భోజనం కోసం త్వరలో 100 టన్నుల పోర్టిఫైడ్ కెర్నర్ రైస్ రానుందని ఒక ప్రశ్నకు సమా ధానంగా మంత్రి తెలిపారు. వచ్చేవారం మరో 200 టన్నులు వస్తుందన్నారు. సుమారు వెయ్యి టన్నుల కెర్నర్ రైస్ అవసరమని, దానిని తెప్పించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి వివరించారు.

# గంజాయి, డ్రగ్స్ లైంగిక నేరాలపై విద్యార్థులకు అవగాహన

**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి :** పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ సూచనల మేరకు, పెందుర్తి ప్రభుత్వ జడ్పీ హై స్కూల్‌లో గంజాయి, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు మరియు లైంగిక నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పెందుర్తి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ పి. లక్ష్మి నిర్వహించారు ఈ సందర్భంగా సబ్ ఇన్‌స్పెక్టర్ పి. లక్ష్మి విద్యార్థినీ-విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ, గంజాయి ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల శారీరకంగా, మానసికంగా ఎదురయ్యే తీవ్రమైన సమస్యలు, చదువుపై భవిష్య త్తుపై పడే దుష్ప్రభావాలను చాలా విపులంగా, సులభంగా అర్థమ య్యే రీతిలో వివరించారు. యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ఉండేందుకు తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల సూచనలు పాటించాలని సూచించారు. అలాగే, లైంగిక నేరాలు, పోక్సో చట్టం, మంచి స్పర్శ చెడు స్పర్శ అంశాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా అనుమానాస్పదంగా ప్రవర్తించినా లేదా ఇబ్బందికర పరిస్థితి ఎదురైనా, భయ పడకుండా వెంటనే తలిదండ్రులు, ఉపాధ్యా యులు లేదా పోలీసులకు సమా చారం ఇవ్వాలని తెలిపారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ విద్యా ర్థుల భద్రతకు అండగా ఉంటు ందని భరోసా ఇచ్చారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన, ఆత్మవిశ్వాసం మరియు సామాజిక బాధ్యత పెరుగుతాయని తెలిపారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా పాంశాలలు, కళాశాలల్లో కొనసాగిస్తామని పెందుర్తి పోలీసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 70 ఏళ్ల కల - నెరవేరుతున్న వేళ

## లింగవరం గొడుగుమామిడి మధ్య తారురోడ్డు నిర్మాణం సంతోషం :సర్పంచ్ రామకృష్ణ

**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 7 మనం ప్రతినిధి :** ఎన్నో దశాబ్దాలుగా సరైన రహదారి లేక ఇబ్బందులు పడుతున్న గ్రామస్తుల ఆశలు చివరికి నెరవేరాయి. లింగవరం నుండి గొడుగుమామిడి గ్రామం వరకు తారురోడ్డు నిర్మాణాన్ని సర్పంచ్ కె. రామకృష్ణ స్వయంగా పర్యవేక్షిస్తూ పూర్తి చేయించారు. ఈ రహదారి నిర్మాణంతో పిప్పలదొడ్డి, గొడుగుమామిడి, లంకవీధి, నల్లబెల్లి గ్రామాల ప్రజలకు రాకపోకలు సులభమవడంతో పాటు అత్యవసర సేవలు, వ్యవసాయ రవాణా, విద్యార్థుల ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారనుంది.

ఈ సందర్భంగా సర్పంచ్ కె. రామకృష్ణ మాట్లాడుతూ, "సుమారు 70 సంవత్సరాలుగా సరైన రోడ్డు లేక ప్రజలు ఎన్నో అవస్థలు పడ్డారు. గతంలో పలువురు నాయకులు హామీలు ఇచ్చినా అమలు కాలేదు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలనే సంకల్పంతో అధికారులను, నాయకులను పలుమార్లు కలుస్తూ నిరంతరం కృషి చేశాం. చివరకు ఈ రోజు ఆ గ్రామాలకు తారురోడ్డు అందించడం ఎంతో సంతోషంగా ఉంది," అని తెలిపారు.రోడ్డు పూర్తవడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌ను అభినందించారు. అభివృద్ధి దిశగా ఇది ఒక కీలక అడుగని గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ



కార్యక్రమంలో వైఎస్సార్సీపీ పంచాయతీ అధ్యక్షుడు సాగిన సతీష్, పీఈఎస్ కార్యదర్శి సిదేరి కర్రయ్య, చిట్టిబాబు, రాజేష్, గ్రామస్తులు మరియు అధికారులు బాలరాజు, సత్యనారాయణ, యువరాజ్ పాల్గొన్నారు.

## రమాభాయి జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించిన దళిత నాయకులు



పాయకరావుపేట, ఫిబ్రవరి 7 మనం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సతీమణి రమాభాయి జయంతి సందర్భంగా శనివారం పట్టణం లోని పంచాయతీ కార్యా లయం వద్ద గల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి దళిత నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ ఉన్న వారికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు నెలపర్తి అర్జున్, వార్డు మెంబర్ తాటిపాక లోవరాజు, సీనియర్ దళిత నాయకులు నెలపర్తి నాగరాజు, గారా చంటి, కాకర బుచ్చిరాజు, నానాజీ మరియు రిక్షా సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని యువకుడు బ్యాంక్ దోపిడీకి యత్నం



**దేవరాపల్లి మనం ప్రతినిధి :** మండల కేంద్రం స్థానిక ఆర్టిసి కాంప్లెక్స్ సమీపంలో కోఆపరేటివ్ బ్యాంక్ దోపిడీకి గుర్తుతెలియని యువకుడు శుక్రవారం రాత్రి 11 30 నిమిషాలు ప్రాంతంలో బ్యాంకు లోపలికి చొరపడ్డాడని చోడవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి అప్పల రాజు తెలిపారు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారుశనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం రాత్రి బ్యాంకు మేనేజర్ గది వెనక భాగం నుంచి కిటికీలను తొలగించి లోపలికి ప్రవేశించాడని తెలిపారు మెయిన్ చెస్ట్ డోర్ ఓపెన్ కాలేదని తెలియజేశారు క్లూస్ టీం వివరాలు సేకరించడం జరిగిందని త్వరలోనే ఆ వ్యక్తిని పట్టు కుంటామని బ్యాంక్ లో ఒక్క రూపాయి కూడా దొంగలించబడలేదని సీఐ తెలిపారు పైన ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తి యొక్క వివరాలు తెలిసినట్లయితే 9440796092 ఈ నెంబరు కు సమాచారం తెలియజేయవలసిందిగా ఎస్సై వి సత్యనారాయణ కోరారు.

## పనసపుట్టులో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**దుంబ్రిగుడ, ఫిబ్రవరి 7, మనం న్యూస్:** మండలంలోని ఖంర్డూం పంచాయతీ పనసపుట్టులో మండల పరిషత్ నిధులతో సుమారు 3 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణానికి ఆ పంచాయతీ సర్పంచ్, మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కిమ్ముడు హరి, వైస్ ఎంపీపీ ఆనందరావు హిందూ సాంప్రదాయ పరంగా పూజలు నిర్వహించి శనివారం శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని వర్షాలు కురిసినప్పుడు వీధులన్నీ దురద మయంగా ఉండటాన్ని పరిశీలించిన సర్పంచ్, వైస్ ఎంపీపీ సీసీ రోడ్డు నిర్మా ణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో మం డల పరిషత్ నిధులతో రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకు న్నామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్ కిల్లో రాజబాబు, పాంగి లచ్చన్న, సీనియర్ నాయకులు వెంకట రావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ క్రీడాకారిణి జూరెడ్డి హైమావతి కి సత్కారం



**తగరపువలస, మనం ప్రతినిధి:** సౌత్ ఏసియన్ బాల్ బ్యాడ్మింటన్ లో భారత్ తరపున పాల్గొని బంగారు పతకం సాధించిన స్వర్ణ పతక విజేత జూరెడ్డి హైమావతి ని తగరపువలస అనిల్ నీరుకొండ మెడికల్ కాలేజీలో అసోసియేషన్ సీనియర్ క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. విశాఖపట్నం జిల్లా మారుమూల ప్రాంతం నునపర్తి గ్రామం నుండి జూరెడ్డి హైమావతి అంతర్జాతీయ స్థాయిలో గొప్ప ప్రదర్శనతో విజయం సాధించి స్వర్ణ పతకం గెలిచి మన విశాఖ పట్నంకు, ఆంధ్ర రాష్ట్రానికి అలాగే మన దేశానికి గర్వకారణంగా నిలిచిందని విశాఖపట్నం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ, భీమిలి బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ మాకాల శంకర్రావు కొనియాడారు. 7 సార్లు జాతీయ స్థాయిలో ఆడి ఒకసారి స్టార్ ఆఫ్ ఆంధ్రగా పేరు తెచ్చుకుందని తెలిపారు. క్రీడా కోటాలో తప్పకుండా ఉద్యోగం పొందుతుందని ఆకాంక్షించారు. ప్రస్తుతం హైమావతి అనిల్ నీరుకొండ మెడికల్ కాలేజీలో బాల్ బ్యాడ్మింటన్ కోచ్‌గా విధులు నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు ఎన్నారై హాస్పిటల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ నవీన్ గుప్తా తండ్రి గారైన బాల్ బ్యాడ్మింటన్ సీనియర్ క్రీడాకారులు తగరపువలస ప్రముఖ వ్యాపారి దేవుళ్ళు, చిల్ల రమణ, చిల్లా ఆదినారాయణ, శ్రీనివాస్, సురేష్ కుమార్, మెడికల్ కాలేజీ పీడీ గున్నాజీ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగ్ ఉచ్చులో యువత..!!

### -అప్పుల పాలవుతున్న యువకులు - సీఐ వాసు నాయుడు హెచ్చరిక

**ఆనందపురం. మనం న్యూస్. ఫిబ్రవరి 7 :** టి-20 క్రికెట్ వరల్డ్ కప్ ప్రారంభమైన వేళ ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లకు యువత ఆకర్షితులవుతూ భారీగా డబ్బులు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆనందపురం సీఐ సిహెచ్ వాసు నాయుడు పేర్కొన్నారు.బెట్టింగ్‌ల కారణంగా అప్పుల పాలై కుటుంబాలకు చెప్పలేక మానసిక ఒత్తిడికి గురవుతున్న ఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు.మొబైల్ ఫోన్లలో వివిధ రకాల అక్రమ యాప్స్ డౌన్‌లోడ్ చేసి ఈజీగా డబ్బులు వస్తాయనే మాయలో పడితే చివరికి నష్టాలే మిగులుతాయని స్పష్టం చేశారు. కొందరు యువకులు డబ్బులు కట్టలేక తల్లిదండ్రులు, బంధుమిత్రులతో బాధ పంచుకోకుండా తీవ్ర నిర్ణయాలకు వెళ్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఏ సమస్య వచ్చినా పోలీసులను సంప్రదించాలని, 100 శాతం సహాయం చేస్తామని సీఐ భరోసా ఇచ్చారు. తను ఉన్నతాధికారులు క ఎప్పుడూ అందుబాటులో ఉంటా మన్నారు.యువత చదువు, క్రీడలు, ఉద్యోగ అవకాశాలపై దృష్టి పెట్టాలని, అక్రమ ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్ యాప్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. క్రికెట్‌ను కేవలం వినోదంగా మాత్రమే చూడాలని సూచించారు.



## తహసీల్దార్‌గా కాకర నూకరాజు బాధ్యతలు స్వీకరణ



**గొలుగొండ ఫిబ్రవరి 7మనం న్యూస్:**గొలుగొండ మండలం నూతన తహసీల్దార్‌గా కాకర నూకరాజు శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఇంతకుముందు మాకవరపాలెం మండలంలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహించి పదోన్నతిపై గొలు గొండ మండలానికి బదిలీపై రావ డం జరిగింది.ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలో భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చి కృషి చేస్తానని తెలిపారు.

# విద్యాంజలి ఒక అమృత కలశం

## ఎం ఈ ఓ లు శివ రాణి, జయప్రద




**భీమునిపట్నం, మనం ప్రతినిధి:** విద్యాంజలి ప్రధాన లక్ష్యం.. ప్రత్యక్ష అనుసంధానం ద్వారా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యాంజలి వెబ్ పోర్టల్ తో సమాజంలో ఉన్న వాలంటీర్లు తమకు నచ్చిన ప్రభుత్వ లేదా ప్రభుత్వ సహాయ పాఠశాలలతో నేరుగా కనెక్ట్ అయి ఆయా పాఠశాల కావలసిన సౌకర్యాలు కల్పించడమేనని ఎం ఈ ఓ లు శివరాణి, జయప్రద చెప్పారు. శనివారం చిట్టివలస జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండలంలో పనిచేస్తున్న ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో విద్యాంజలి వెబ్ పోర్టల్ పై అవగాహన కలిగించడానికి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక శిక్షణ పొందిన రాష్ట్ర మరియు జిల్లాస్థాయి రిసోర్స్ పర్సన్లు కే.సన్యాసినాయుడు, నందగోపాల్ ప్రధానోపాధ్యాయులకు శిక్షణను ఇచ్చారు. జాతీయ విద్యా విధానం 2020 యొక్క దృష్టి విద్యాంజలి కార్యక్రమమని భారతదేశంలో విద్యను సమూలంగా మార్చడానికి సమాజ భాగస్వామ్యం చాలా కీలకమని జాతీయ విద్యా విధానం నొక్కి చెప్తుందని తెలియజేశారు. ముఖ్యంగా విద్యార్థుల భద్రతకు వారి అభివృద్ధికి పునాది వేస్తూ వారి జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే అంతిమ లక్ష్యమని పాఠశాల సముదాయ కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వై. జగన్నాథ స్వామి, తిరుమల శ్రీదేవి, శివ జ్యోతి, అదేవిధంగా సిఆర్పిలు త్రినాథ్, శివ దయాలు, కొండ పాల్గొన్నారు.

# బాలికలు అండగా సూర్యోదయ సంస్థ



**పాయకరావుపేట మనం న్యూస్:** తుని ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు రోజుల నుండి దీం రక్తం దొరకక జాస్మిన్ 15 సంవత్సరాల బాలిక రక్తం తక్కువ ఇబ్బందిప్త్ర పడుతుంటే వారి కుటుంబ సభ్యులకి మరియు ఇతర అందరికీ రక్తం గురించి తెలియజేసి ఏర్పాటుకు ప్రయత్నం చేశారు కానీ వారు రక్తం ఏర్పాటు చేయలేకపోయారు అప్పుడు సూర్యోదయ సంస్థ కు తెలియజేయగానే సూర్యోదయ సంస్థ సభ్యులు కె రిషికేష్ స్వయంగా వెళ్లి రక్తదానం చేసి ఆ బాలిక జీవితంలో వెలుగులు నింపారు అలాగే రక్తం పరీక్షలు నిమిత్తం వారికి సగం డబ్బులు తగ్గేలా మన సూర్యోదయ సంస్థ అండగా నిలిచింది ఇంతటి సహాయం చేసినందుకు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు ఇలా మంచి కార్యక్రమాలు చేస్తున్న సూర్యోదయ సంస్థ మున్ముందు ఎన్నో మంచి కార్యక్రమాలు చేయాలని ఎందరో జీవితాలలో వెలుగులు నింపాలని బాలిక తల్లిదండ్రులు స్వయంగా తెలియజేసింది సూర్యోదయ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# విశాఖ ట్రాఫిక్ ఏడీసీపీ చొరవతో రోడ్డుపై గుంత పూడ్చివేత







**విశాఖపట్నం మనం న్యూస్:** విశాఖపట్నంలోని జగదాంబ కూడలిలో రోడ్డుపై ఏర్పడిన గుంత కారణంగా గత కొంతకాలంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విధుల్లో భాగంగా అక్కడి నుంచి వెళ్తున్న విశాఖ ట్రాఫిక్ ఏడీసీపీ ప్రవీణ్ కుమార్ ఈ సమస్యను గమనించి వెంటనే జివిఎంసీ అధికారులకు సమాచారం అందించారు.ఆయన చొరవతో స్పందించిన జివిఎంసీ సిబ్బంది కేవలం రెండు గంటల్లోనే అక్కడికి చేరుకుని గుంతను పూడ్చివేశారు. ప్రధాన కూడలిలో సమస్య త్వరగా పరిష్కారం కావడంతో వాహనదారులు, స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ అధికారుల స్పందనను అభినందించారు.

# పెదవలస సంతలో పోలీసుల ప్రత్యేక డ్రైవ్

## 9 నుండి డిజిటల్ మార్కెటింగ్ పై వర్క్ షాప్

**తగరపువలస, మనం ప్రతినిధి:** అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం వారు 20 రోజుల పాటు నైపుణ్య మరియు వ్యాపారాభివృద్ధి శిక్షణ (ఇవసిడిపి -2026) కార్యక్రమమును ఆంధ్రప్రదేశ్ మైక్రో, స్మాల్ అండ్ మీడియమ్ ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మరియు కేంద్ర ప్రభుత్వ ర్యాంప్ (రైజింగ్ అండ్ ఆక్సిలీరేటింగ్ పెర్ఫార్మన్స్) ప్రోగ్రామ్ ఆధ్వర్యంలో, జే.ఎన్.టీ.యూ, గురజాడ విజయనగరం ద్వారా వర్క్ షాప్‌ను నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రతినిధులు ఒక ప్రకటన లో తెలియచేసారు. ఈ నెల 9నుండి మార్చి 4 వరకు అంట్రప్రెన్యూర్షిప్ మరియు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం ఉద్యోగ అవకాశాలను పెంచడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను అభివృద్ధి చేయడంలో సహాయ పడుతుందని,విద్యార్థులు మరియు యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను మరియు వ్యాపార ఆలోచనలను అభివృద్ధి చేసుకోవాలని కోరుతున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. మురళికృష్ణ, డైరెక్టర్స్ డా.చంద్రశేఖర్, విశ్వప్రసాద్, మేనేజ్మెంట్ విబాగాధిపతి డా. యు. రాము తెలియజేశారు.

# రామాయణాన్ని ఆక్సిజన్లా స్వీకరించండి..బంకుపల్లి సంతోష్..




**కవిటి మనం న్యూస్ :** శనివారం సాయంత్రం కళ్యాణి ఆంగ్ల పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన రామాయణ అవగాహన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి విద్యార్థులకు రామాయణం పుట్టుపూర్వోత్తరాలు రచించిన వాల్మీకి రామా యణంలోని ప్రతి ఒక్క ఘట్టాన్ని విద్యార్థులకు తెలియజేశారు. అలాగే రామాయణం భారత భాగవతాలు ప్రతి ఒక్క విద్యార్థి చరిత్ర తెలుసుకొని తద్వారా సమాజం బాగుపడుటకు ప్రతి ఒక్క విద్యార్థి కృషి చేయాలని అన్నారు. రామాయణం పై అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు ఇచ్చిన సమాధానాలతో ఆయన చాలా సంతోషచందడమే కాక రామా యణము లాగే భారత భాగ వతాలు కూడా అధ్యయనం చేయాలని విద్యార్థులకు తెలియజేశారు. ప్రతిరోజు ఇటువంటివి పట్టణం చేయడం వల్ల మీ విద్యాభ్యాసంతో పాటు సమాజ శ్రేయస్సు కోరుకున్న వారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపల్ బిందు మాధవి అధ్యక్షతన జరగా కార్యక్రమంలో ఏవో రాణి ఇన్చార్జి మున్సిపల్ శ్రీదేవి ఉపాధ్యాయుల సంతోష్ అంజన, పవిత్ర, శ్రావ్య శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అక్రిడేషన్ కమిటీలో గిరిజనేతరవిలేకరులకేనా పెద్దపీట..!

## గిరిజన హక్కులు చట్టాలు కాలరాస్తున్న గిరిజనేతరులు

## ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం అధ్యక్ష మహేష్ కార్యదర్శి కృష్ణ




**అల్లూరి జిల్లా పాడేరు మనం ప్రతి నిధి :** రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల పాటు విలేకరులకు అక్రిడేషన్ మంజూరు చేయడం హర్ష వ్యక్తమే అయితే అల్లూరి సీతారామరాజు జిల్లాలో అక్రిడేషన్ కమిటీ(డి ఎమ్ ఏ సి)లో గిరిజనేతర విలేకరులకే జిల్లా అక్రిడేషన్ కమిటీలో ప్రాధాన్యత కల్పించడంపై ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు తాగుల మహేశ్వరరావు, కార్యదర్శి కొర్ర కృష్ణారావులతో పాటు ఆ సంఘ విలేకరులు తప్పు పట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన విలేకరులు విలేకరులు కారా..? గిరిజన విలేకరుల పట్ల ఇంత చిన్నచూపు ఎందుకు..! జిల్లా కలెక్టర్ కి తెలియకుండానే డీ పీ ఆర్ ఓ కార్యాలయంలో మంతనాలు జరుగుతున్నాయా..! జిల్లా వ్యాప్తంగా గిరిజనేతర విలేకరులకే అవకాశాలు కల్పించడం దేనికి నిదర్శనమని వారు ప్రశ్నించారు. గిరిజన విలేకరులు ప్రముఖ పత్రికల్లో పని చేస్తున్నప్పటికీ వారికి జిల్లా అక్రిడేషన్ కమిటీలో అవకాశాలు కల్పించకుండా గిరిజనేతర విలేకరులకు అవకాశాలు కల్పించడం చాలా బాధాకరమని దీన్ని ప్రతి ఒక్క గిరిజన విలేకరులు స్పందించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారన్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులకు అన్ని హక్కులు చట్టాలు కలిగి ఉన్నప్పటికీ అన్ని దాంట్లో గిరిజనులను బినామీలుగా తయారుచేసి గిరిజనేతరులురాజ్యమేలుతున్నారని వారు ధ్వజమెత్తారు. పాత్రికేయ రంగంలో కూడా గిరిజనేతరులకే జిల్లా సమాచార శాఖ అధికారులు ప్రాధాన్యత ఇవ్వడం చూస్తుంటే గిరిజన ప్రాంతంలో గిరిజనులకు ఏ విధంగా గిరిజనేతరులు చిన్న చూపు చూస్తున్నారో అర్థమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేటప్పుడు గిరిజన ప్రాంతానికి చెందిన గిరిజన పాత్రికేయుల పేర్లు పంపకుండా గిరిజనేతరుల పాత్రికైలా పేర్లను పంపించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రాంతానికి అనుకూలంగా వ్యవహరించాలని ఈ ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులకు సర్వక్కులు ఉన్నప్పటికీ ఆ హక్కులు చట్టాలను తుంగలో తొక్కుతూ గిరిజనేతరులు రాజమేలుతున్నారని వారన్నారు. గిరిజన పాత్రికేయులందరూ ఐక్యం అవ్వాల్సిన ఔషయకత ఎంతైనా ఉందని, అక్రిడేషన్ విషయంపై జిల్లా సమాచార శాఖ అధికారులను ప్రశ్నించాల్సి ఉందన్నారు. అక్రిడేషన్ విషయంపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలియజేశారు. గిరిజన ప్రాంత గిరిజన విలేకరులందరూ ఐకమ్ కావలసిన అవశ్యకత ఎంతైనా ఉందని, మన చట్టాలు హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు పారిజాతం ట్రెజరరీ పాంగి రాము, మీన్న నాయక్ (పండు) రాజారావు,శ్రావణ్ కుమార్,కేశవ పడల్, శ్రీరామ్, దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినుల పట్ల అసభ్య ప్రవర్తన ఉపాధ్యాయుడి సస్పెన్షన్

అల్లూరి జిల్లా పాడేరు మనం ప్రతి నిధి : ఫిబ్రవరి 07: పాడేరు మండలం అయినాడ పంచాయతీ పరిధిలోని రాయిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఉపాధ్యాయుడిపై జిల్లా యంత్రాంగం వేటు వేసింది. పాఠశాలలో ఎస్.జి.టి గా విధులు నిర్వహిస్తున్న పాంగి సుబ్రహ్మణ్యం విద్యార్థినులను లైంగికంగా వేధిస్తున్నారని, అసభ్య పదజాలంతో అభ్యంతరకరంగా ప్రవర్తిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన మండల విద్యాశాఖాధికారి ఈ నెల 5వ తేదీన ప్రాథమిక విచారణ నివేదికను సమర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖాధికారి, ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఫిబ్రవరి 6, శుక్రవారం పాఠశాలలో క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, సర్పంచ్ మరియు గ్రామస్తుల సమక్షంలో విచారణ జరిపి నివేదికను కలెక్టరుకు అందజేశారు. ఉపాధ్యాయుడి ప్రవర్తనపై వచ్చిన ఆరోపణలు నిజమని తేలడంతో, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాంగి సుబ్రహ్మణ్యంను శనివారం (ఫిబ్రవరి 7) విధుల నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా, నిందితుడిపై పాడేరు పోలీస్ స్టేషన్‌లో ఎఫ్.ఐ.ఆర్ నెం. 07/2026 నమోదైంది. విద్యార్థినుల పట్ల అమానుషంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# విశాఖ యానిమల్ రెస్క్యూ సెంటర్‌కు రాయవరం పులి



**మధురవాడ, మనం ప్రతినిధి:** తూర్పు గోదావరి జిల్లా రాయవరం మండలం కూర్మపురంలో పట్టుబడ్డ పెద్దపులి ని శనివారం ఉదయం విశాఖలోని ఇందిరాగాంధీ జూలాజికల్ పార్క్ పరిధిలోని యానిమల్ రెస్క్యూ సెంటర్‌కు తరలించారు.? గత కొన్ని రోజులుగా ఆప్రాంత ప్రజలను భయాందోళనలకు గురిచేసిన పులిని అటవీ శాఖ అధికారులు అత్యంత చాకచక్యంగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి, మత్తు ఇంజక్షన్ ఇచ్చి బోనులో బంధించిన సంగతి తెలిసిందే. శనివారం ప్రత్యేక వాహనంలో ఈ పులిని విశాఖకు తీసుకువచ్చారు. ?వన్యప్రాణి సంరక్షణ అధికారి ముహమ్మద్ ఖ్వాజా మొహియుద్దీన్, జూ క్యూరేటర్ జి. మంగమ్మ స్వయంగా పులి రాకను పర్యవేక్షించారు. ప్రస్తుతం పులి ఆరోగ్యం నిలకడగా ఉందని, నిపుణులైన వైద్య బృందం పర్యవేక్షణలో దానికి చికిత్స అందిస్తున్నామని అధికారులు వెల్లడించారు.

# జాతీయ రహదారిపైకి వన్యప్రాణులు

## ఆందోళనలో స్థానికులు



**మధురవాడ, మనం ప్రతినిధి:** గరంలోని కంబాలకొండ అభయారణ్యం నుండి వన్యప్రాణులు జాతీయ రహదారిపైకి రావడం ఇప్పుడు ఆందోళనకరంగా మారింది. జింకలు రహదారిపైకి రావడంతో వాహనదారులు ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. కంబాలకొండ, జూ పార్క్ మసీద్ జంక్షన్, సిరి గుడి, ఎండాడ, లా కాలేజ్ వరకు జింకలు తరచుగా కనిపిస్తున్నాయి. అటవీ ప్రాంతం నుండి ఫెన్సింగ్ దాటుకుని వస్తున్న ఈ మూగజీవాలు వేగంగా వెళ్లే వాహనాల కింద పడి మృత్యువాత పడుతున్నాయి. దీనికి తోడు వీధి కుక్కల దాడులు కూడా తోడవ్వడం పరిస్థితిని మరింత తీవ్రం చేస్తోంది. జింకల సంచారం చూపరులకు వినోదాన్ని పంచుతున్నప్పటికీ వాటి ప్రాణాలకు మాత్రం రక్షణ కరువైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటవీ శాఖ తక్షణమే స్పందించి రహదారి వెంబడి బలమైన రక్షణ గోడలు లేదా ఎత్తైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని,? వన్యప్రాణుల రక్షణకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

# స్పెషల్ జుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

## దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేది 5, మార్చి, 2026
## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత



**మనం న్యూస్ విజయనగరం:** విజయనగరం జిల్లాలోని శృంగవరపు కోటలో గల స్పెషల్ జుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పోస్టు భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషను జారీ చేసామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత ఒక ప్రకటనలో తెలిపారు. స్పెషల్ జుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పోస్టు దరఖాస్తుకు చివరి తేదీ: 05-03-2026, సాయంత్రం 5:00 గంటల వరకు అని ఆమె తెలిపారు. గౌరవ వేతనం: నెలకు రూ. 45,000/- మరియు రూ. 5,000/- ప్రయాణ భత్యం ఇవ్వబడుతుంది. కోర్టు నిర్వహణ (పని వేళలు): ప్రత్యేక న్యాయమూర్తి II తరగతి కోర్టు వారానికి 5 రోజులు (సోమవారం నుండి శుక్రవారం) ఉదయం 7:30 గంటల నుండి 10:30 గంటల వరకు నిర్వహించాలి. అర్హతలు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జుడీషియల్ సర్వీస్‌లో పనిచేసి రిటైర్ అయిన వారు. కనీసం సూపర్ వైజర్ ర్యాంక్ తగ్గకుండా పనిచేసి, లా డిగ్రీ కలిగిన జుడీషియల్ మినిస్టీరియల్ సర్వీస్ రిటైర్డ్ ఉద్యోగులు. కనీసం 5 ఏళ్లు న్యాయ వాదిగా పనిచేసి, ప్రస్తుతం ప్రాక్టీస్‌లో లేని వారు (వయస్సు 45 నుండి 65 ఏళ్ల మధ్య ఉండాలి). లా డిగ్రీ కలిగి, కనీసం 3 ఏళ్ల పాటు మెజిస్ట్రేట్ అధి,కారాలు నిర్వహించిన రిటైర్డ్ గెజిటెడ్ అధికారులు. అనంతలు: ప్రస్తుతం న్యాయ వాదిగా ప్రాక్టీస్ చేస్తున్న వారు, స్థానిక సంస్థల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, గతంలో నేర చరిత్ర లేదా క్రమశిక్షణ చర్యలు ఎదుర్కొన్న వారు ఈ పోస్టుకు అనర్హులు. దరఖాస్తు విధానం: అభ్యర్థులు తమ బయోడేటా మరియు విద్యార్హత ధృవీకరణ పత్రాలు, రిటైర్మెంట్ ప్రొసీడింగ్స్, పెన్షన్ పేమెంట్ ఆర్డర్ వంటి అటెస్టెడ్ కాపీలను మూడు సెట్లు జతచేసి 05-03-2026, సాయంత్రం 5:00 గంటల లోపు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి, జిల్లా కోర్టు, విజయనగరం కార్యాలయంలో ధరఖాస్తులను సమర్పించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి అచ్చెన్న



**టెక్కలి జనవరి 07 మనం న్యూస్ :** రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు . టెక్కలి నియోజకవర్గం, కోటబొమ్మాళి మండలం, నిమ్మడ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గ్రీవెన్స్ కు వచ్చిన అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు వారి నుండి నేరుగా సమస్యలను తెలుసుకొని, వ్యక్తిగతంగా అర్జీలు స్వీకరించారు. అర్జీదారుల నుంచి వచ్చిన ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు వెంటనే పంపిస్తూ పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నానని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రౌతు లక్ష్మీపురం సీతారామాలయ అభివృద్ధికి రూ. 15 లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే ఎంజీఆర్

## రౌతు లక్ష్మీపురంలో ఆధ్యాత్మిక శోభ
## ఎమ్మెల్యే ఎంజీఆర్ చొరవపై సర్వత్రా హర్షం



**మనంన్యూస్** పాతపట్నం: నియోజకవర్గంలోని ఆధ్యాత్మిక కేంద్రాల పునరుద్ధరణే ధ్యేయంగా పాతపట్నం శాసన సభ్యులు ఎంజీఆర్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఈ క్రమంలో పాతపట్నం మండలం, రౌతు లక్ష్మీపురం గ్రామంలో వెలసిన ప్రాచీన శ్రీసీతారామాలయ అబి,వృద్ధికి తిరుమల తిరుపతి దేవ స్థానం అనుబంధ శ్రీవాణి ట్రస్టు నుండి రూ.15,00, 000/- (పదిహేను లక్షల రూపా యలు) మంజూరు చేయించారు. నిధుల వినియోగం అభివృద్ధి పనులు ఈ నిధులతో ఆలయ ప్రాంగణంలో పలు అభివృద్ధిపనులను చేపట్ట నున్నారు ఆలయ గర్భాలయ పునరుద్ధరణ మరియు మంˆమ్మతులు భక్తుల సౌకర్యార్థం మండపం నిర్మాణం. ఆలయ ప్రాంగణంలో మౌలిక వసతుల కల్పించి ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలోని పురా తన ఆలయాలకు పూర్వవైభవం తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు శ్రీవాణిట్రస్ట్ అధి కారులతో సంప్రదింపులు జరిపి, ఈ నిధులను త్వరితగతిన మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. భక్తి భావం పెంపొందించేలా ఆలయాలను తీర్చిది ద్దేందుకు మరిన్ని నిధులు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. చాలా కాలంగా నిధుల కొరతతో ఉన్న సీతారామాలయ అభివృద్ధికి ఎమ్మెల్యే ఎంజీఆర్ చొరవ చూపి నిధులు మంజూరు చేయించడం పట్ల రౌతు లక్ష్మీపురం గ్రామస్తులు మరియు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. వి. లక్ష్మణమూర్తి

# ఎ.పి.పి.ఎస్.సి. పరీక్షల నిర్వహణలో లోపాలు జరగరాదు

**మనం న్యూస్** శ్రీకాకుళం: స్థానిక జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి, ఎస్వీ లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించబడుతున్న ఫారెస్ట్ బీట్ అధికారి, అసిస్టెంట్ బీట్ అధికారి, దేవాదాయ శాఖలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్ 3, మరియు తానేదర్ ఇన్ ఎ.పి. ఫారెస్ట్ సభార్డినేట్ సర్వీస్ ఉద్యోగాలకు సంబంధించిన పరీక్షలు నిర్వహణకు సంబంధించి సంబంధిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి ఎస్వీ. లక్ష్మణమూర్తి మాట్లాడుతూ ఎ.పి.పి.ఎస్.సి. నోటిఫికేషన్ 6/2025,10/2025 ,13/2025 ద్వారా వెలువడిన ఫారెస్ట్ బీట్ అధికారి, అసిస్టెంట్ బీట్ అధికారి, దేవాదాయ శాఖలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్ 3, మరియు తానేదర్ ఇన్ ఏపీ ఫారెస్ట్ సభార్డినేట్ సర్వీస్ ఉద్యోగాలకు సంబంధించిన పరీక్షలు తేదీ 9. 2.2026 నుండి తేదీ 11.2.2026 వరకు నిర్వహించుట జరుగుతుందని తెలిపారు . సంబంధిత పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు వారి యొక్క హాల్ టికెట్ తో పాటు ఒరిజినల్ ఐడెంటి కార్డు ఆధార్ గాని ఓటర్ ఐడి గాని లేక పాన్ కార్డు గాని ఏదైనా ఐడి కార్డుతో హాజరవ్వాలని తెలిపారు. ఈ పరీక్షలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల (మెన్) శ్రీకాకుళం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల(ఉమెన్)అరసవెల్లి రోడ్డు శ్రీకాకుళం, మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఎచ్చెర్ల, శ్రీకాకుళం, ఈ మూడు కేంద్రాల్లో రెండు పూటల ఉదయం మరియు మధ్యాహ్నం పరీక్షలు నిర్వహించుట జరుగుతుందని, ఈ పరీక్షలకు సంబంధించి మొత్తం 1375 మంది అభ్యర్థులు హాజరవుతారనీ పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు త్రాగునీటి సదుపాయం కల్పించాలని, ఎగ్జామ్స్ సెంటర్ల వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశమునకు పోలీస్, విద్యుత్, ఎ.పి.ఎస్.ఆర్టీసీ, అధికారులు మరియు వి. బాబురావు, అసిస్టెంట్ సెక్రటరీ ఏ.పీ.పీ.ఎస్సీ, కె.భాస్కర్‌రావు సెక్షన్ ఆఫీసర్, శ్రీకాకుళం డిప్యూటీ తహశీల్దార్ కే.శ్రీనివాసరావు, నరసన్నపేట డిప్యూటీ తహసీల్దార్ కె.శరత్ బాబు, జి. సిగడం డిప్యూటీ తహసీల్దార్,ఎన్. నిర్మల, ప్రభుత్వ డిగ్రీకళాశాల (మెన్) ప్రిన్సిపాల్ డా.వై. పోలి నాయుడు, డిగ్రీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. సూర్య చంద్రరావు, డా. అంబేద్కర్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. రాజశేఖర్ రావు, కలెక్టర్ కార్యాలయం సూపరింటెండెంట్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌ను త్రిప్పి కొడదాం దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేద్దాం



**ముంచంగిపుట్టు మనం ప్రతినిధి :** అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్టు మండల కేంద్రంలో, గల సిహెచ్ లో సిఐటియు మండల కార్యదర్శి, కె శంకర్ రావు ఆధ్వరంలో ఈనెల 12న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె జయప్రదం చేయాలని, శానిటేషన్ యూనియన్ నాయకులు, కె సుబ్బలక్ష్మి ,కే గాసన్న , శానిటేషన్ సానిటేషన్ వర్కర్ల మస్య ముద్రించి న డిమాండ్ నోటీసు వైద్య అధికారి వారికి అందజేశారు, అనంతరం కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం కార్మికుల గొంతు నొక్కే నాలుగు నల్ల చట్టాలు వెంటనే ఉపసంహరించుకోవాలని, కార్మికులకు అనుకూలమైన 29 కనీస వేతనం చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కూటమి సర్కార్, కాల వ్యాపన చేయడం సరికాదని , పాత కార్మిక చట్టాల యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ, యొక్క 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కి, యావత్ కార్మికులు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తు, ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ, మండల కార్యదర్శి, కే త్రినాథ్, కె దోంబురు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం

## ఊరి బడిని కాపాడుకుందాం!



**ముంచింగి పుట్టు మనం ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ముంచింగి పుట్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలికలు- 1 పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారులు కోడా క్రిష్ణమూర్తి, బి.త్రినాధ రావులు "ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం ఊరి బడిని కాపాడుకుందాం" అనే పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల అధ్యక్షులు సమరెడ్డి రాజు మాట్లాడుతూ యుటిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు యుటిఎఫ్ ప్రచురించిన కరపత్రాల ఆవిష్కరణ ఎంఇవో 1, 2 చేతుల మీదుగా జరిగిందని, ఫిబ్రవరి నుండే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ ప్రతి పాఠశాలలో ప్రారంభించాలని, అప్పుడే మన పాఠశాలల్లో శతశాతం నమోదు సాధ్యమవుతుందని, దీనిని ఉపాధ్యాయులందరూ గమనించి ఆయా గ్రామ పాఠశాలల్లో ఎస్ఎంసి చైర్మన్లు, గ్రామస్తులు, యువతతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించేలా హామీ తీసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారి కోడా క్రిష్ణమూర్తి మాట్లాడుతూ: ప్రభుత్వ పాఠశాలలు మనుగడ సాధించాలంటే అన్ని పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలలకు అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బాలికలు 1 పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడా.లక్ష్మి, లక్ష్మీపురం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నీలకంఠేశ్వరరావు, బంగారు మెట్ట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయిని రాజేశ్వరి, యుటిఎఫ్ జిల్లా కోశాధికారి యం. ధర్మారావు, మండల ప్రధాన కార్యదర్శి సీసా.గోపి, జిల్లా కౌన్సిలర్ గాసన్న పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో లగేజీలు ప్రయాణికులకు తప్పని కష్టాలు

## కార్గో బస్సుగా మారిన ఆర్టీసీ ఇబ్బందులు పడిన మహిళా ప్రయాణికులు





**ముంచంగిపుట్టు మనం ప్రతినిధి:** ప్రయాణికులను గమనిస్తానాలకు చేర్చాల్సిన ఆర్టీసీ బస్సును లగేజీలు వేసి కార్గో బస్సుగా మార్చడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురైన సంఘటన చోటు చేసుకుంది.ఆర్టీసీ బస్సు లో మహిళలకు కేటాయించిన సీట్లలో నీటి గొట్టాల సర్దుబాటు! చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు.2026 ఫిబ్రవరి 7న అనకాపల్లి నుండి జోలాపుట్టు ఆర్టీసీ బస్సు లో శనివారం మహిళలకు కేటాయించిన సీట్ల లో నీటి గొట్టాల సర్దుబాటు చేయటం తో కూర్చోవాటనికి వీలు లేక గత్యంతరం లేక గంటల తరాబడి నిల్చోని ప్రయాణం సాగించమని బస్సు కిటికీ ల పై తాటి కాయంత అక్షరాలతో వ్రాయటం తప్ప ఆచరణలో శూన్యమని ఇదేనా సంప్రదాయం అంటూ మండిపడ్డారు. బస్సు స్టాప్ లో ఖాళీ ఉన్నపటికీ విధులకు విరుద్ధంగా డ్రైవర్ కండక్టర్ బస్సు నెంబర్ ఏపి35జెడ్0095 లోపల పొడవైన నీటి గొట్టాల (లాగేజి ) పెట్టించుట సరికాదని పలూరు ప్రయాణికులు అవేదన వ్యక్తం చేశారు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంభదితా అనకాపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ తగు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరారు.

# పెండింగ్ స్కాలర్ షిప్ లపై వినతిపత్రం ఇచ్చిన యాజమాన్యాలు..



**బొబ్బిలి మనం ప్రతినిది** : 2023-2024 నుంచి ప్రైవేటు డిగ్రీ కళాశాలలకు పెండింగులో ఉన్న స్కాలర్ షిప్ లు మరియు ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తరువాత పెండింగులో ఉన్న స్కాలర్ షిప్ లను విడుదల చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాలు అందజేయడం జరుగు తుంది.అందులో భాగంగా శనివారం ఉదయం బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన ను బొబ్బిలి ప్రైవేటు కళాశాలల యాజమాన్య ప్రతినిధులు రౌతు వాసుదేవరావు, టి.కృష్ణమూర్తి, రెడ్డి మోహనరావు, అప్పలనాయుడు లు బొబ్బిలి కోటలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ సమావేశాలలో ఈ అంశాన్ని సంబంధిత మంత్రి నారా లోకేశ్ ,మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే బేబినాయ న తెలియజేశారు.

# సీజన్ ఫోర్ గా రానున్న సీగ్రామ్స్ రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్




విశాఖపట్నం **మనంన్యూస్ :** ఒక చారిత్రాత్మక, అనుభవపూర్వకమైన మ్యూజిక్ ఫెస్టివల్ సీగ్రామ్స్ రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్, ఎంతో ఎదురు చూస్తున్న సీజన్ ఫోర్‌తో మళ్ళీ ముందుకు వచ్చింది. ఇది బాలీఉడ్‌కు చెందిన చిరస్మరణీయమైన మెలొడీలను, హిప్-హాప్ లోని ఉర్రూతలూగించే బీట్లతో మేళవిస్తుంది. మునుపటి ఎడిషన్ల అద్భుతమైన విజయాల నేపథ్యంలో ముందడుగు వేస్తూ ఈ సంవత్సరం రాయల్‌ స్టాగ్ బూమ్‌బాక్స్, అత్యంత ఆశయ పూర్వకమైనదిగా రూపొందనున్నది. దీనిలో అత్యంత పేరుప్రఖ్యాతులను పొందిన భారతీయ మరియు అంతర్జాతీయ మ్యూజికల్ టాలెంట్ల అసామాన్యమైన శ్రేణి ఉన్నది. ఈ కళాకారులు నాలుగు అద్భుతమైన యువ హబ్స్ వైజాగ్, కోల్‌కతా, ముంబయ్ మరియు మొహాలీల్లో మల్టీ సిటీ టూర్ చేస్తారు. రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్, నేటి యువతకు అభిరుచి కలిగిన అంశాలను అల్లుకుని సాగే ఉపసాంస్కృతిక అంశాలను, జనరేషన్ లార్జ్-మ్యూజిక్‌ను, ఫ్యాషన్‌ను, ఫుడ్‌ని మరియు గేమింగును మేళవించే ఒక విలక్షణమైన భావాన్ని శ్రోతలకు అందిస్తుందన్న పేరుప్రఖ్యాతులు కలిగినది. సీజన్ 4 కోల్‌కతాలో 21 ఫిబ్రవరి 2026న ప్రారంభమవుతుంది. ఆ తర్వాత వైజాగ్ (మార్చ్ 7), ముంబయ్ (మార్చ్ 21) మరియు మొహాలీ (మార్చ్ 28) లకు తరలి వెడుతుంది. ప్రారంభించిననాటి నుండి ఈ ఫెస్టివల్, చారిత్రాత్మక బాలీఉడ్ గళాలు మరియు డైనమిక్ హిప్-హాప్ యాక్టుల మధ్య ఉర్రూతలూగించే కొలాబరేషన్ల ద్వారా భారతదేశపు లైవ్ మ్యూజిక్ ముఖచిత్రాన్ని మార్చివేసింది. ఈ సంవత్సరపు శక్తి నిండిన లైనప్‌లో అంతర్జాతీయ సంచలన తార అలన్ వాకర్, ర్యాప్ సూపర్‌స్టార్ బాద్‌షా, చార్ట్-టాపర్స్ అర్మాన్ మలిక్ మరియు డివైన్‌లు ఉన్నారు. వారితో పాటు సుస్వరం కలిగిన నీతి మోహన్, నిఖిత గాంధి, రష్మీత్ కౌర్ మరియు శ్రీరామ చంద్ర, లెజెండరీ బ్యాండ్ ఫాజిల్స్ ఉన్నారు. ఈ ఉత్కంఠను మరింతగా పెంచుతూ హిప్-హాప్ ప్రముఖులు రఫ్తార్ మరియు డీనో జేమ్స్, డీ జే సాహిల్ గులాటీలు కూడా ఉంటారు. సంగీతపరంగా అగ్రస్థానానికి చేరుకున్న హిట్స్, ఇంకా ఉర్రూతలూగించే పెర్ఫార్మెన్సుల అవిస్మరణీయమైన ప్రస్థానాన్ని వీరు తప్పకుండా అందిస్తారు. అంతే కాక, గేమింగ్ సెన్సేషన్ పాయల్ ధరేతో ముఖాముఖీ సందర్భంగా అభిమానులు అందరూ, ఉత్కంఠను కలిగించే గేమింగ్ ఫేస్ ఆఫ్‌ను ఆశించవచ్చు.

# బొబ్బిలి లో దాహం కేకలు..!

## వేసవి రాకముందే పట్టణ ప్రజలకు త్రాగునీటి కష్టాలు...!

**బొబ్బిలి జనవరి 07 మనం న్యూస్ :** బొబ్బిలి పట్టణంలో గత మూడు రోజుల నుండి పుర పాలక అధికారులు త్రాగునీటి సరఫరాను పూర్తిగా నిలిపి వేశారు. దీంతో పట్టణంలో త్రాగునీటి కోసం దాహం కేకలు ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. నీటి సరఫరాను బొబ్బిలి పట ణంలో ఎందుకు నిలుపుదల చేశారనేది పురపాలక అధి కారులు ప్రజలకు గాని, మీడియా కానీ ఎలాంటి సమాచారం తెలియజేయకుండా, ఇలా అర్ధాం తరంగా, త్రాగునీటి సరఫరాను నిలిపివేయడం ఎంతవరకు సమంజసమని పట్టణ ప్రజలు పురపాలక అధికారులు తీరుపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే వేసవికాలం సమీపించక ముందే బొబ్బిలి పట్టణ ప్రజలకు త్రాగునీటి కష్టాలను పురపాలక అధికారులు రుచి చూపిస్తున్నారని ప్రజ లందరూ ఆరోపిస్తున్నారు. ఇప్పు డే ఇలా త్రాగునీటికి ఇబ్బందులు పెడితే మండు వేసవిలో త్రాగు నీరు ఇస్తారా? అన్న నమ్మకాలు అయితే కనిపించడం లేదని పట్టణ ప్రజలు అను కుం టున్నారు. అయితే ఇలా త్రాగు నీటి సమస్య వచ్చినప్పుడు ప్రజ లకు గతంలో ఉండే పురపాలక పాలకవర్గం, అధి,కారులు, కలసి ట్యాంకర్ ద్వారా పట్టణ ప్రజలకు త్రాగునీటిని సరఫరా చేసే విధంగా ప్రత్యన్ మాయ ఏర్పాట్లు చేసే వారిని పట్టణ ప్రజలు అంటున్నారు. కానీ ప్రస్తుతం ఉన్న అధికార పార్టీ (కూటమి ప్రభుత్వం) పాలకవర్గం కనీసం పట్టించు కోకపోవడంపై పాలక వర్గం, పురపాలక అధికారుల తీరుపై పట్టణ ప్రజలు తీవ్రంగా వ్యతి రేకిస్తున్నారు. ఇప్పటికైనా పుర పాలక అధికారులు, పుర పాలక పాలకవర్గం కలసి పట్టణ ప్రజలకు త్రాగునీటిని సకాలంలో పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.